# గణపతి అథర్వశీర్షమ్

1. ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః ।
భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాగ్ం సస్తనూభిః ।
వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః ।
స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః ।
స్వస్తి నో బృహస్పతిర్దధాతు ।
ఓం శాంతిః శాంతిః శాంతిః

2. ఓం నమస్తే గణపతయే ।
త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి ।
త్వమేవ కేవలం కర్తాఽసి ।
త్వమేవ కేవలం ధర్తాఽసి ।
త్వమేవ కేవలం హర్తాఽసి ।
త్వమేవ సర్వం ఖల్విదం బ్రహ్మాసి ।
త్వం సాక్షాదాత్మాఽసి నిత్యమ్ ।

3. ఋతం వచ్మి ।
సత్యం వచ్మి ।

4. అవ త్వం మామ్ । అవ వక్తారమ్ ।
అవ శ్రోతారమ్ ।
అవ దాతారమ్ । అవ ధాతారమ్ ।
అవానూచానమవ శిష్యమ్ ।
అవ పశ్చాత్తాత్ । అవ పురస్తాత్ ।
అవోత్తరాత్తాత్ । అవ దక్షిణాత్తాత్ ।
అవ చోర్ధ్వాత్తాత్ । అవాధరాత్తాత్ ।
సర్వతో మాం పాహి పాహి సమంతాత్ ।

5. త్వం వాఙ్మయస్త్వం చిన్మయః ।
త్వమానందమయస్త్వం బ్రహ్మమయః ।
త్వం సచ్చిదానందాఽద్వితీయోఽసి ।
త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి ।
త్వం జ్ఞానమయో విజ్ఞానమయోఽసి ।

6. సర్వం జగదిదం త్వత్తో జాయతే ।
సర్వం జగదిదం త్వత్తస్తిష్ఠతి ।
సర్వం జగదిదం త్వయి లయమేష్యతి ।
సర్వం జగదిదం త్వయి ప్రత్యేతి ।
త్వ భూమిరాపోఽనలోఽనిలో నభః ।
త్వం చత్వారి వాక్పదాని ।

7. త్వం గుణత్రయాతీతః ।
త్వం అవస్థాత్రయాతీతః ।
త్వం దేహత్రయాతీతః ।
త్వం కాలత్రయాతీతః ।
త్వం మూలాధారస్థితోఽసి నిత్యమ్ ।
త్వం శక్తిత్రయాత్మకః ।
త్వాం యోగినో ధ్యాయంతి నిత్యమ్ ।
త్వం బ్రహ్మా త్వం విష్ణుస్త్వం రుద్రస్త్వమిం
ద్రస్త్వమగ్నిస్త్వం వాయుస్త్వం సూర్యస్త్వం
చంద్రమాస్త్వం బ్రహ్మ భూర్భువః స్వరోమ్ ।

8. గణాదిం పూర్వముచ్చార్య వర్ణాదీం స్త
దనన్తరమ్ । అనుస్వారః పరతరః । అర్ధేందు
లసితమ్ । తారేణ ఋద్ధమ్ ।
ఏతత్తవ మనుస్వరూపమ్ ।
గకారః పూర్వరూపమ్ । అకారోమధ్యమ
రూపమ్ । అనుస్వారశ్చాంత్య
రూపమ్ । బిందురుత్తర రూపమ్ ।
నాదః సంధానమ్ । సగ్ంహితా సంధిః ।

సైషా గణేశవిద్యా । గణక ఋషిః ।
నిచృద్గాయత్రీచ్ఛందః ।
గణపతిర్దేవతా । ఓం గం గణపతయే నమః ।

9. ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి ।
తన్నో దంతిః ప్రచోదయాత్ ।

10. ఏకదంతం చతుర్హస్తం పాశమంకుశ ధారిణమ్ ।
రదం చ వరదం హస్తైర్బిభ్రాణం మూషకధ్వజమ్ ।
రక్తం లంబోదరం శూర్పకర్ణకం రక్తవాసనమ్ ।
రక్తగంధానులిప్తాంగం రక్తపుష్పైః సుపూజితమ్ ।
భక్తానుకంపినం దేవం జగత్కారణమచ్యుతమ్ ।
ఆవిర్భూతం చ సృష్ట్యాదౌ ప్రకృతేః
పురుషాత్పరమ్ ।
ఏవం ధ్యాయతి యో నిత్యం స యోగీ
యోగినాం వరః ॥

11. నమో వ్రాతపతయే । నమో గణపతయే ।
నమః ప్రమథపతయే । నమస్తేఽస్తు లంబో
దరాయైకదంతాయ విఘ్ననాశినే శివసుతాయ
వరదమూర్తయే నమః ॥
ఏతదథర్వశీర్షం యోఽధీతే స
బ్రహ్మభూయాయ కల్పతే ।
స సర్వవిఘ్నైర్న బాధ్యతే ।
స సర్వత్ర సుఖమేధతే ।
స పంచమహాపాపాత్ ప్రముచ్యతే ।
సాయమధీయానో దివసకృతం పాపం నాశయతి ।
ప్రాతరధీయానో రాత్రికృతం పాపం నాశయతి ।
సాయం ప్రాతః ప్రయుంజానో
పాపోఽపాపో భవతి ।
సర్వత్రాధీయానోఽపవిఘ్నో భవతి ।
ధర్మార్థ కామ మోక్షం చ విందతి ।

ఇదమథర్వశీర్షమశిష్యాయ న దేయమ్ ।
యో యది మోహాద్ దాస్యతి స పాపీయాన్ భవతి ।
సహస్రావర్తనాద్యం యం కామమధీతే తం తమనేన
సాధయేత్ ।
అనేన గణపతిమభిషించతి స వాగ్మీ భవతి ।
చతుర్థ్యామనశ్నన్ జపతి స విద్యావాన్ భవతి ।
ఇత్యథర్వణవాక్యమ్ ।
బ్రహ్మాద్యావరణమ్ విద్యాన్న బిభేతి కదాచనేతి ॥
యో దూర్వాంకురైర్యజతి స వైశ్రవణోపమో భవతి ।
యో లాజైర్యజతి స యశోవాన్ భవతి ।
స మేధావాన్ భవతి ।
యో మోదకసహస్రేణ యజతి స
వాంఛితఫలమవాప్నోతి ।
యః సాజ్య సమిద్భిర్యజతి స సర్వం లభతే స
సర్వం లభతే ॥
అష్టౌ బ్రాహ్మణాన్ సమ్యగ్ గ్రాహయిత్వా
సూర్యవర్చస్వీ భవతి ।
సూర్యగ్రహే మహానద్యాం ప్రతిమాసన్నిధౌ వా
జప్త్వాసిద్ధమంత్రో భవతి ।
మహావిఘ్నాత్ ప్రముచ్యతే ।
మహాదోషాత్ ప్రముచ్యతే ।
మహాప్రత్యవాయాత్ ప్రముచ్యతే ।
స సర్వవిద్భవతి స సర్వవిద్భవతి ।
య ఏవం వేద । ఇత్యుపనిషత్ ।

ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

# గణపతి అథర్వశీర్షమ్

గణపతి అథర్వణ శీర్షమనేది అథర్వణ వేదంలో నుండి తీసుకోబడినది. అంగిరస–అథర్వణ అనే ఋషులు దీనిని దర్శించినందువలన ఈ పేరు వచ్చినది. నథర్వతి–నచలతి ఇది అథర్వః. ఎవరి మనస్సయితే తదేక దృష్టితో ఉంటుందో అటువంటి వాడే అథర్వణుడు అని ఆయన యొక్క నిర్వచనం. అటువంటి గొప్ప ఋషి దర్శించిన అథర్వణవేదం నుండి ఎంచుకోబడినది ఈ గణపతి అథర్వశీర్షమ్. గణపతి అథర్వణ శీర్షమ్‌ను గణపతి ఉపనిషత్తు అని కూడా అంటారు. శంకరాచార్యులు పది ఉపనిషత్తులకు వ్యాఖ్యానం వ్రాశారు. వాటిని ప్రధాన ఉపనిషత్తులు అంటారు. గణపతి ఉపనిషత్తు ప్రధాన ఉపనిషత్తులలో లేదు.

అంతమాత్రాన గణపతి ఉపనిషత్ అప్రధానమైనది కాదు. ఇది కూడా ముఖ్యమైనదే కాని శంకరులు దీని మీద వ్యాఖ్యానం చేయలేదు. దీనిని గురించి ఉపనిషత్ బ్రహ్మయోగి అనే ఆయన దీని మీద వ్యాఖ్యానం చేశారు. ఆయన వాసుదేవేంద్ర అనే ఋషి యొక్క శిష్యుడు. ఆయన చేసినటువంటి వ్యాఖ్యానాన్ని ప్రధానంగా తీసుకుని మన గురుపీఠానికి చెందిన స్వామి తత్త్వవిదానందులవారు దీని మీద వ్యాఖ్యానం వ్రాశారు. అదే విషయం మీద మనకిప్పుడు చర్చ జరుగుతోంది.

**1. ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే**

గణాలు మధ్యలో నీవు గణపతివి అంటే అధిపతివి. వీటన్నిటి మధ్యలో రకరకాలైన దేవతా సమూహాలన్నిటికి నీవు అధిపతివి. నిన్ను నేను స్తుతిస్తున్నాను. మనకు 11 రుద్రులు, 12 ఆదిత్యులు, మరుత్తులు 7×7=49 ఉన్నారు. ఇవన్నీ దేవతా గణాలు. ఈ గణాలన్నిటికి నాయకుడవు నీవు.

**2. కవిం కవీనా ముపమశ్రవస్తమమ్**

నీవు కవులలో కవివి. నేను నిన్ను ప్రార్థిస్తున్నాను. కవి అనగానే కవిత్వము వ్రాసేవాడని కాదు. క్రాంత దర్శీ కవి. ఎవరైతే వేదాన్ని చక్కగా దర్శిస్తారో ఆ దార్శనికుడు కవి. నీవు వేదపండితులలో పండితుడవు.

**3. జేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పతః**

జేష్ఠులలో జేష్ఠుడవు. పూజలు చేసినప్పుడు ప్రప్రథంగా గణపతిని పూజిస్తాము. ప్రతి కార్యక్రమంలోనూ నీవే ప్రథముడవు. వేదాన్ని ఎవరైతే బాగా అధ్యయనం చేశారో అటువంటి ఆ బ్రహ్మవేత్తలలో నీవు బ్రహ్మవు. నీవు వచ్చి కూర్చుని మా ప్రార్థనను విని మా కోర్కెలను తీర్చు.

**4. ప్రణోదేవి సరస్వతి వాజేభిర్వాజినీవతీ। ధీనామవిత్ర్యవతు। గణేశాయ నమః। సరస్వత్యై నమః। శ్రీగురుభ్యోన్నమః**

సరస్వతిదేవీ! నీకు ప్రణామాలు. వాక్కుకి నీవు అధిదేవతవు కాబట్టి నీకు నమస్కారములు. నాకు ధీశక్తిని ప్రసాదించు. నన్ను కాపాడు. గణేశా నీకు నా నమస్కారములు. సరస్వతీ నీకు నా నమస్కారములు. గురుదేవులకు నా నమస్కారములు.

**5. హరిః ఓం శాంతిః శాంతిః శాంతిః** మొదటి శాంతి అధిభూతశాంతి – మాతో సహజీవనం చేసే జీవుల

నుంచి విపత్తి లేకుండా కాపాడు, అధిదైవశాంతి దైవపరమైన ఆటంకాలు, వరదలు తుఫానులు, భూకంపాలు, గ్రీష్మతాపము క్షేమమువంటి ప్రకృతివైపరిత్యాలు లేకుండా చేయి. అధ్యాత్మమునందు శరీరపరంగా ఎటువంటి రుగ్మతులు లేకుండా చేయి. మనస్సును శాస్త్రఅధ్యయనానికి సానుకూలంచేయి. మూడురకాల తాపత్రయాలు (అవరోధాలు) లేకుండా మమ్మల్ని కాపాడు.

# గణపతి అథర్వ శీర్షమ్

## శాంతి మంత్రం

**1. ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః**
**భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః**

1. చెవుల ద్వారా వినే సమస్తమైన విషయాలు మంగళం కలుగజేయుగాక, శ్రేయస్సుని కలుగజేయుగాక. మంగళకరమైన విషయాలనే వినాలి, మంచి విషయాలను వినాలంటే సత్పురుషుల సాంగత్యం చేయాలి. దాని వలన మంచిచెడులు తెలుస్తాయి. మొదట సత్సాంగత్యం చేయాలి. అందువలన మనం సద్గురువులను ఆశ్రయించ గలుగుతాము. సత్‌గురువుల యొక్క ప్రాప్తి ఎప్పుడైతే వచ్చిందో వాళ్ళు ఏది నిజమో, ఏది అసత్యమో దానిని మనకు తేటతెల్లం చేస్తారు. సద్గురువుల యొక్క ప్రాపకం ఎప్పుడైతే వచ్చిందో ముముక్షుత్వం వస్తుంది.

వారి ప్రాపకం ఎంత కష్టమో చెబుతారు వివేక చూడామణిలో. సత్‌గురువు **సత్**ని చూపిస్తారు. సత్‌తో సాంగత్యము కలుగజేస్తారు. అందువలన వారి మాటలను శ్రవణం చేయాలి. (**శ్రవణం కుర్యాత్**) ఆ విధంగా మీరు జీవన్ముక్తి పొందే అవకాశముంటుంది. మంచి మాటలు వినడం వలన ఇంతటి ప్రయోజనం కలుగుతుంది.

2. మంచి విషయాలను నేను చూసేటట్లుగా శుభాలని దర్శించేటట్లుగా చేయి. సత్‌దర్శనం – సత్‌ని చూసే భాగ్యం అందరికి ఉండదు. సత్‌ని దర్శించే శక్తిసామర్థ్యాలను నాకివ్వు. ఈ సాధన కొరకై నాకు ఆరోగ్యాన్నివ్వు.

3. **స్థిరైరంగైస్తుష్టువాగ్ంం సస్తనూభిః**

నాకు జవసత్వాలు ఇవ్వు. అంగాలూ శరీరమూ స్థిరంగా ఉండేటట్టు చేయి. అవి ఆరోగ్యవంతంగా ఉండాలి.

4. **వ్యశేమ దేవహితం యదాయుః**

దేవతలు మాకు నిర్దేశించిన ఆయువునంతటిని శ్రవణ, మనన నిదిధ్యాసనలలో లీనమయ్యేటట్లుగా మమ్మల్ని అనుగ్రహించు.

5. **స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః**

కీర్తివంతుడైనటువంటి ఇంద్రుడు మనకు మేలు చేయుగాక. జ్ఞానవంతుడు, బ్రహ్మవిద్య తెలుసుకున్నవాడు. ఆయన మనలను రక్షించుగాక.

6. **స్వస్తి నః పూషా విశ్వవేదాః**

ఆ సూర్యుడు మాకు రక్షణ కలుగుజేయు గాక. విశ్వమంతా సంచరించే ఆయన మమ్మల్ని కాపాడుగాక.

జగత్ పోషకుడైన సూర్యుడు మాకు సమృద్ధిగా ఆహారాన్ని ఇవ్వు గాక.

**7. స్వస్తి నస్తార్‌క్ష్యో అరిష్టనేమిః**

అరిష్టనేమి - ఎటువంటి ఆటంకాలు లేకుండా ఎగురగలిగే ఆ గరుత్మంతుడు వేదాధ్యయనం చేస్తున్న మమ్మల్ని రక్షించుగాక. శాస్త్ర అధ్యయనంలో మాకు ఎటువంటి ఆటంకం కలుగకుండ మమ్మల్ని దీవించు గాక.

**8. స్వస్తి నో బృహస్పతిర్దధాతు**

దేవతల గురువు అయిన ఆ బృహస్పతి మాకు శుభములు కలుగజేయుగాక. మంగళములు కలుగ చేయుగాక.

ఓం శాంతిః శాంతిః శాంతిః

**2. ఓం నమస్తే గణపతయే**

ఓ గణపతిదేవా నీకు నా నమస్కారములు. గణపతి అంటే గణాలకు అధిపతి.

తల ధీశక్తికి (తెలివికి సూచిక) చిహ్నము. దీనిని పట్టుకున్నట్లయితే ఉత్కృష్టమైన స్థితికి చేరుకుంటారు. పెద్ద చెవులు శ్రవణానికి గుర్తు. శ్రవణం కుర్యాత్. ఆధిపత్యం గణాల మీద ఇచ్చినందు వలన ఆయన గణపతి అయ్యాడు. శివగణా లన్నిటికి అధిపతి. ప్రమాణ్యబుద్ధితో శాస్త్రాన్ని అధ్యయనం చేసి ఆ ఫలాన్ని అందుకునే భాగ్యముంటుంది. మిమ్మల్ని మీరు తెలుసుకోవాలంటే ప్రామాణ్యమంత ముఖ్యం. ఏదీ నాది కాదు. అంతా ఆ భగవంతుడు ఇచ్చినదే. మనస్సు, బుద్ధి ఏదీ నాది కాదు. అంతా భగవత్ ప్రసాదమే. చమకంలో నమే అంటాం నమే-నాది కాదు. హెూమం చేసేటప్పుడు ఇదం న మమ అంటాం అంటే ఇది నాది కాదు. అలాగే నమః అంటే న మే అని.

గణపతి ఉపనిషత్తులో ఐదు అంశాలున్నాయి. 1) నిర్గుణపరబ్రహ్మ, 2) సగుణపరబ్రహ్మ, 3) మంత్రభాగము, 4) ఉపాసనాభాగము. 5) ఫలము- వీటి గురించి వ్యాఖ్యానం.

**2A. త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి**

నీవే ప్రత్యక్షంగా తత్త్వంగా ఉన్నావు. తత్త్వంగా కనిపించేదంతా నువ్వే. తత్త్వమంటే నీవే ఆ పరమ సత్యానివి. కనిపించేదంతా మిథ్యారూపంగా ఉన్నది. ఎలాగ తాడు మీద పాము ఆరోపించబడినదో అలా ఈ నిర్గుణ బ్రహ్మ మీద ప్రపంచమంతా ఆరోపించబడినది. సత్యమైన ఆ పరమాత్మ మీద ఈ విశ్వమంతా ఆరోపించ బడినది. మిథ్యారూపంగా ఆరోపించబడినది. పరమ సత్యానివి నీవే. ఆ సద్‌రూపంగా నీవే ఉన్నావు. సత్ అంటే త్రికాల అబాధితం సత్యం. మూడు కాలాలలోను తిరస్కరింపబడనిది. ఇది లేదని చెప్పడానికి లేదు. మూడు కాలాలలోను ఉండేది. కుండ మట్టి విశ్లేషణ. కుండగాను మట్టి ఉన్నది. కుండ కాకుండాను మట్టి ఉన్నది. కుండ పగిలాకా మట్టి ఉంది. ఎల్లప్పుడూ మట్టి ఉన్నది. కుండ అనే పదార్థం లేదు. మట్టే పదార్థం. ఆ మట్టినే ఒక ఆకారంగాను, ఒక ప్రయోజనం కొరకై కుండ అని నామకరణం చేశాము. అదే మట్టిని కుండ అంటున్నాము. అలాగే ఈ ప్రపంచం కూడా బ్రహ్మ యొక్క ఒక మిథ్యారూపము. ఆ మాయానుండే ఇదంతా వ్యక్తమవుతోంది.

ప్రత్యక్షం బ్రహ్మ అంటే ఎదురుగుండా ఇదం ఇదం అని కనిపించే సమస్త ప్రపంచము, వస్తుజాతము బ్రహ్మ మాత్రమే. బ్రహ్మ అంటే ఇంద్రియ గోచరం కాదు. ఎలా సాధ్యమంటే కనిపిస్తున్న ప్రతిదీ బ్రహ్మ, ఏది వినిపిస్తుందో అదే బ్రహ్మ. పంచజ్ఞానేంద్రియాలు నీకు తెలిపేటటువంటి సమస్త అనుభవాలు ఆ బ్రహ్మానుభావాలు తప్ప మరొకటికాదు. ప్రపంచాన్ని మీరు సరిగ్గా అర్థం చేసుకున్నట్లయితే అదే బ్రహ్మము. ఆ బ్రహ్మాన్ని మీరు సరిగ్గా అర్థం చేసుకోనట్లయితే అదే ప్రపంచము. అధిభూతం అంటే మన ఎదురుగుండా ఉన్న ప్రపంచంగా భగవంతుడ్ని చూడడం. ప్రత్యక్షం బ్రహ్మ అంటే నాలో ఉండేటటువంటి ప్రతి అంగమూ బ్రహ్మమే. ప్రత్యక్షం అంటే నాకెదురుగా కనిపిస్తున్న ప్రపంచమంతా బ్రహ్మమే అని మరొక అర్థం. నాలో ప్రతి అంగము, అక్షము, అంశము బ్రహ్మమే. బ్రహ్మ వినా మరొకటి లేదు, ముండకోపనిషత్‌లో అధ్యాత్మం అంటే ప్రతి అక్షము అధిభూతంలో ప్రత్యక్షం. అధిభూతంలో శాశ్వతమైన బ్రహ్మ మీకు కనిపిస్తున్న ఈ ప్రపంచమే బ్రహ్మ. (ఇదం=Closeness)

జ్ఞానేంద్రియాలు మీకు ఏ విధమైన అనుభవాన్ని ఇస్తున్నాయో దానిని ఇదం అన్న పదంతో మనం చూస్తాము. శాశ్వతమైన బ్రహ్మ ఇక్కడే ఉన్నాడు. మీ ముందు, మీ వెనుక, కుడివైపు, ఎడమవైపు, క్రింద, పైన ప్రఖ్యాతి చెందిన విశ్వంగా ఆయన ఉన్నాడు. ఎక్కడో వెదకనక్కర్లేదు. నీ కళ్ళెదుటే బ్రహ్మ ఉన్నాడు. చూసేటటు వంటి ఆ జ్ఞాన చక్షువులని నీవు సంతరించుకున్నట్లయితే నీకు బ్రహ్మ కనిపిస్తాడు. ప్రతి వస్తువులోను సద్రూపంగా ఉన్నాడు. ప్రతి జీవరాశిలోను సత్, చిత్, ఆనందంగాను ఉన్నాడు. అధ్యాత్మికంలోకి వెళ్ళినట్లయితే కేనోపనిషత్‌లో Ex. శ్రోత్రస్య స్త్రోత్రం, మనసో మనః, యద్వాచోః వాచం, ప్రాణస్య ప్రాణః, చక్షుస్య చక్షుః, అతిముచ్య ధీరః అంటే చెవి వెనకాల చెవి వినికిడిశక్తి ఏదయితే ఉందో అదే బ్రహ్మ అంటోంది కేన మంత్రం. మనస్సుకి మనస్సు, వాక్కుకి వాక్ధ్వని, ఇదంతా ఒక జడపదార్థము. పాంచభౌతికమైన జడవస్తువు. ఈ జడవస్తువు వింటోంది, తింటోంది, మాట్లాడుతోంది అన్నట్లయితే జడవస్తువైన సున్నిపిండితో బొమ్మను చేశారు. ఆ సున్నిపిండికి ప్రాణప్రతిష్ట చేసిందో ఆ జడమయినటువంటి సున్నిపిండి మనకి చేతన వస్తువై పోయింది. జడమైనటువంటి పాంచభౌతక దేహము మనస్సు, బుద్ధి, చైతన్యం యొక్క సన్నిధి మాత్రం చేత ఇది చేతనత్వాన్ని సంతరించు కుంటోంది. కాబట్టి అన్ని ఇంద్రియాల వెనక ఉన్న శక్తి ఇది అంతా కూడ ఆ బ్రహ్మే. ప్రతి అంశమూ బ్రహ్మమే. ఆధ్యాత్మకంగాను ఆదిభూతంగాను బ్రహ్మగా కనిపిస్తున్నావు.

## 2B. త్వమేవ కేవలం కర్తాసి, త్వమేవ కేవలం ధర్తాసి, త్వమేవ కేవలం హర్తాసి

నీవే సృష్టికర్తవి. ఈ సృష్టి వెనుక ఏదో కారణం ఉండాలి. దానిని తయారుచేసిన వారెవరో ఉండాలి. ప్రతి వస్తువుకి దానిని తయారుచేసినవాడు కనిపిస్తున్నాడు. కాబట్టి ఈ విశ్వమంతా ఒక ప్రణాళికతోటి, నియతితోటి పని చేస్తోంది. దీనిని సృష్టించిన వాడొకడు ఉండాలి. ఆ సృష్టికర్త ఎవరు? అది నువ్వే. త్వం-ఏవ **సృష్టి** కర్త సృష్టికర్తవి నీవే. నీవే దాని పోషణ చేస్తున్నావు. దానికి కావలసిన అన్నీ ఇచ్చి స్థితిమాత్రంగా దానిని నిలబడేలాగ చేస్తున్నావు. అది నిలబడడానికి కారణం కూడ నీవే. **స్థితి** కారణం కూడ నీవే. అంత్యంలో నీలో నీవే **లయం** చేసేసుకుంటున్నావు. ఒకే గణపతిని మూడు అంశలుగా తీసుకుంటున్నాము.

పౌరాణికంగా తీసుకుంటే బ్రహ్మ-విష్ణు-మహేశ్వరులు ముగ్గురు. బ్రహ్మ, విష్ణు,మహేశ్వరులకు భేదం లేదు. అని చెప్పటం దీని తాత్పర్యం. గణపతి = బ్రహ్మ = విష్ణువు=శివుడు. గణపతి మాత్రమే ఇదంతా అని

గణపతి ఉపనిషత్ చెబుతోంది. **జన్మాద్యస్య యతః.** ఇది ముఖ్యమైన బ్రహ్మసూత్రం. దీని గురించి విస్తారమైన వ్యాఖ్యానం వస్తుంది. ఎవరినుంచయితే ఈ సృష్టి అంతా వచ్చిందో అతడే బ్రహ్మ అని చెబుతారు. బ్రహ్మసూత్రం నుంచి ఆధారంగా ఉపనిషత్ వాక్యం వచ్చింది. ఇవే దీనికి సృష్టి, స్థితి, లయ కారణం. భగవంతుడు వద్ద మాయ అనే అంశమున్నది. ఆ మాయ త్రిగుణాత్మకం సత్వ, రజస్, తమో గుణాలున్నాయి. ఈ గుణాలతో కూడిన మాయతో సృష్టి అంతా జరిగింది. పుట్టినటువంటి జీవ, జగత్తు, ఈశ్వరులలో ఈ మూడు గుణాలు ఉండాలి కాబట్టి ఒకొక్కక్కచోట ఒక్కొక్క గుణముండాలి. సృష్టంతా చూసినట్లయితే మూడు గుణాలు మనకి బాగా ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

ఆ మూడింటిలో మొదటిది అధిష్టానంగా **ఈశ్వరుడున్నాడు**. తరువాత మన ఎదురుగా ఈ **జగత్తు** ఉన్నది. తరువాత జీవుడిగా నేనున్నాను. అంటే త్రిపుటి ఈ సృష్టి. అంతా త్రిపుటిగా వ్యక్తమవుతుంది. ఈశ్వరుడు జగత్తు–జీవుడు. ఈశ్వరుడు సత్వ ప్రధానంగా ఉన్నాడు. జగత్తంతా తమోగుణ ప్రధానంగా ఉంది. జీవుడు రజోగుణ ప్రధానంగా ఉన్నాడు. అలా ఉన్నాడు గనుక ఎప్పుడూ ఏదోఒకటి చేస్తూ ఉండాలి. ఆఖరిశ్వాస వరకు ఏదోఒకటి చేస్తూనే ఉంటాడు. అలా ఈ సృష్టి ఏర్పడినది.

భాగవతంలో వాళ్ళవాళ్ళ క్రియలను బట్టి సృష్టి చేసినవాడొకడు, రక్షించేవాడొకడు, హరించేవాడొకడు అని వస్తుంది. వారు చేసే క్రియా కలాపాలను బట్టి ఒక్కొక్క పేరు నిర్ణయించుకున్నాము. అంతేగాని మూడు లేవు అని భాగవతం స్పష్టంగా చెపుతోంది. ఇదే విషయం కైవల్యోపనిషత్ లోకి వెళ్ళినట్లయితే జీవుడికే ఈ Credit అంతా ఇస్తారు. అంటే జీవుడు తన ఉన్నతమైన స్థితిలో అతడే సృష్టికర్త, స్థితికారకుడు, లయకారకుడు కూడ. ఎలాగంటే జీవుడు, ఈశ్వరుడు ఒక్కటే. జీవుడు, ఈశ్వరుడు ఆ పారమార్థిక స్థితిలో ఉన్నదక్కడ ఒక్క చైతన్యం మాత్రమే.

ఇది ఎలా సంభవమంటే సముద్రంలో ఒక అల తేలుతూ చాలా దుఃఖంగా ఉన్నది. అది మెల్లమెల్లగా ఒడ్డు వైపు చేరుతోంది. ఒడ్డు చేరగానే అలమాయమైపోతుంది. ఇలా నా జీవితం ముగిసిపోతోందని దిగులు పడుతోంది. అంతట్లో ఒక జ్ఞాని వచ్చి నీవేం దిగులు పడనక్కర లేదు. నీ స్వరూపం నీరు. ఆ సముద్రం కూడా నీరే. కాబట్టి స్వరూపతః నీకు మరణం లేదు. అల ఆకారం మాత్రమే సంతరించుకున్నావంతే. ఇది ఒక వేషం మాత్రమే. ఆ వేషంలో కొంతసేపు ఆడావు. పిదప నీరుగా మారిపోయావు. సముద్రంగా నీవే, అలగాను నీవే. ఏ మార్పు లేదు. తుషారముగాను నీవే, తుంపరగాను నీవే. నీరుగా నీ నిజస్థితిని తెలుసుకుంటే నీకు పుట్టుక లేదు, మరణమూ లేదు. ఆ సముద్రమంతా నీవే. ఆ జ్ఞానాన్ని ఎప్పుడైతే తెలియచేశాడో అప్పుడా అలకి చింత మాయమయి పోయింది.

**మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితం, మయ్యేవ సర్వం లయం యాతి – కైవల్యోపనిషత్.**

ఆత్మ నిష్టలో ఈ జీవుడు కూడా ఆ స్థితికి ఎదుగుతాడు. చైతన్యపరంగానే ఇదంతా జరుగుతోంది అన్నట్లుగా ఈ మంత్రం వస్తుంది.

చైతన్యం స్వరూపమైన నా నుండే ఈ సృష్టంతా వస్తోంది. నాలోనే ఇదంతా ప్రతిషిత్తమయి ఉన్నది. నేను దీనికంతటికి స్థితికారకుడను. అంత్యంలో నాలోనే లయమయిపోతోంది. ఆ చైతన్యంలోనే ఇదంతా

లయమైపోతోంది.

**2C. త్వమేవ సర్వం ఖల్విదం బ్రహ్మాసి । త్వం సాక్షాదాత్మాసి నిత్యమ్ ।**

నీవే ఈ బ్రహ్మవై ఉన్నావు. నిత్యానిత్యం చూస్తే రెండే ఉంటాయి. ఒకటి నిత్యవస్తువు, రెండు అనిత్య వస్తువు ఉంటుంది. ఈ ప్రపంచమంతా అనిత్య వస్తువు. నిత్యవస్తువు చైతన్యం మాత్రమే. జీవిపరంగా చూస్తే ఆత్మ అంటాము. బ్రహ్మాండం పరంగా బ్రహ్మ అంటాము. కాబట్టి మనకు చైతన్యమొక్కటే ఉన్నది. చైతన్యం అంటే అది నువ్వే బ్రహ్మవి. ఈ ప్రపంచంగా కనిపిస్తున్నావు గాని నిజంగా నీ స్వరూపము బ్రహ్మ మాత్రమే. నీవు బ్రహ్మవు అయి ఉన్నావు. (త్వమ్ ఆత్మాసి నిత్యం). నిత్యము, సత్యము అయినటువంటి ఆత్మవి నీవే. ఈశ్వరుడిలో ఉండేటటువంటి చైతన్యం బ్రహ్మ అయినట్లయితే, ఇక్కడ జీవుడిలో ఉండే చైతన్యం ఆత్మ. ఇక్కడి ఆత్మ అక్కడి బ్రహ్మ రెండూ ఒక్కటే. గణపతి = బ్రహ్మ, గణపతి = ఆత్మ. బ్రహ్మ = ఆత్మ అయింది. బ్రహ్మ, ఆత్మ ఒక్కటే. ఆత్మ అంటే నేను, నా స్వరూపము. నేను అనేదే ఆత్మ. నేను ఆ బ్రహ్మనై వున్నాను.

**అహం బ్రహ్మ అస్మి మహావాక్యం.** సాక్షాత్ అనే పదానికి వ్యాఖ్యానం.

సాక్షాత్ ఆత్మ అంటే నేను. అహం అనేది నాకు తెలుస్తోంది. నేనున్నాను అనేది తెలుస్తోంది కాబట్టి సాక్షాత్ అన్నది చెప్పారిక్కడ. శాస్త్రం ఏం చెబుతోంది అంటే ప్రత్యక్షము, పరోక్షము, అపరోక్షము అంటారు. ఈ అపరోక్షము సాక్షాత్ అంటారు. నేనున్నాను అని నాకెవరు తెలియజేయనక్కర్లేదు. ఎలా తెలుస్తోంది అంటే తెలుస్తోంది అంతే. నేనున్నాను కాబట్టే పలుకుతున్నాను. నేనున్నాను అనే ఉనికి ఏదయితే ఉందో ఆ ఉనికే బ్రహ్మ, అదే సాక్షాత్ బ్రహ్మ. ప్రత్యక్షం అంటే నాకెదురుగా ఉన్నటువంటి సమస్తమూ ప్రత్యక్షముగా ఉన్నవి. అంటే మన ఇంద్రియాలు తెలియజేసేవన్నీ ప్రత్యక్షమే (direct experience). పరోక్షం అంటే విశ్లేషణ వల్ల తెలిసేది. లేదా ఎక్కడో దూరంగా ఉన్నది. కేవలం మనస్సుకి మాత్రమే తెలుస్తుంది. పరోక్షంగా స్వర్గమున్నది. దానిని మనం చూడలేము. స్వర్గాదిలోకాలను మనం దర్శించలేము.

ఆత్మ **అపరోక్షము. సాక్షాత్** అది నువ్వే. Subject నువ్వే never object. చూసేవాడు ఎవరైతే ఉన్నాడో అతడే ఆత్మ. నిత్యమైనటువంటి, సత్యమైనటువంటి ఏకమైనటువంటి ఆత్మవు నీవే. కాబట్టి ఆ ఆత్మపరంగా ఎటువంటి మార్పు లేదు.

**3. ఋతం వచ్మి । సత్యం వచ్మి ।**

ఋతం, సత్యం రెండూ ఒక్కటే. నిజమే పలుకుతున్నాను. దీనిలో స్వల్పమైన తేడా ఉన్నది. ఋతము అంటే Spiritual knowledge. అంటే అహం బ్రహ్మ అస్మి. తత్వమసి ఈ విధమైన knowledge వృత్తిలోకి అంటే ఆలోచనలోకి వెళ్ళింది. సుప్తచేతనంలోకి sink కాలేదింకా. Knowledge level లో settle అయ్యింది. సుప్తచేతనంలోకి వెళ్ళినట్లయితే automaticగా ఆ ధ్యాసలోనే అంటే ఆత్మనిష్ఠలోనే ఉంటారు. కాబట్టి ఋతం అనేది సత్యంగా మారాలి. ముందు Intellectual levelగా settle అయ్యింది. తరువాత subconscious mind లోకి వెళ్ళాలి. మనం ఏవిధంగా అయితే సుషుప్తిలో ఆనందాన్ని పొందుతున్నామో, జాగ్రదావస్థలోనూ అటువంటి ఆనందాన్నే పొందుతాము. బృహదారణ్యక మంత్రం చెబుతోంది... జ్ఞాని జాగ్రదావస్థలో అటువంటి ఆనందాన్నే పొందుతాడు. సుషుప్తిలో ఏ conditions వలన ఆనందము పొందుతాడు. సుషుప్తిలో ఎటువంటి అంతరాలు లేవు. జాగ్రదావస్థలో

స్వగత బేధము లేకుండ అటువంటి ఆత్మనిష్ఠలో ఉండటం వలన అంతటా బ్రహ్మనే దర్శిస్తున్నాడు. అటువంటి వానికి ఎటువంటి రాగద్వేషాలు లేవు. అవ్యాజమైనటువంటి ప్రేమ మాత్రమే ఉన్నది. ఆ స్థితిలో అతడికి సుషుప్తిలో ఎటువంటి ఆనందాన్ని అనుభవిస్తున్నాడో జాగ్రదావస్థలోను అటువంటి ఆనందాన్నే అనుభవిస్తున్నాడని అభయాన్ని ఇస్తోంది ఆ బృహదారణ్యక మంత్రం.

సత్యమంటే absolute truth ఋతం అంటే వ్యవహార సత్యం. 1) వ్యవహార సత్యము ఋతం అంటే సాపేక్షిక సత్యం, 2) పారమార్థిక సత్యము అసలైన సత్యం . ఋతం అంటే universal order ఈ విశ్వమంతా ఒక నియతితోటి ఒక ప్రణాళికతోటి వ్యవహారం చేస్తోంది. ఆ order ని మనం ఋతం అంటాము. సత్యమంటే ఆ నియతి వెనుక ఉన్న పారమార్థిక సత్యము. అనంతమైనటువంటి సత్యము. సత్–చిత్–ఆనందమేదయితే ఉన్నదో దానిని సత్యమని అంటాము. నాకు లౌకికమైన knowledge ఉన్నది. ఈ నాలెడ్జిని పారమార్థిక స్థితికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఋతం వచ్మి, సత్యం వచ్మి. నేను లౌకికంగా ఉన్నప్పుడు ద్వైతంలో ఉన్నాను (ఋతం). నేను ఆ అద్వైతస్థితిలో ఉన్నాను (సత్యం) పారమార్థికం.

**4. అవ త్వం మామ్ । అవ వక్తారమ్ । అవ శ్రోతారమ్ । అవ దాతారమ్ । అవ ధాతారమ్ । అవానూచానమవ శిష్యమ్ । అవ పశ్చాత్తాత్ । అవ పురస్తాత్ ।**

అవ అంటే క్రిందిస్థాయి అంటారు. అవతరణం అంటే క్రిందికి దిగడం. కాని ఇక్కడ ఇది క్రియాపదం. అవతు అనేది క్రియాపదం. అవతు అంటే నీవు నన్ను రక్షించు. ఉపనిషత్ నేర్చుకోవడానికి వచ్చాను. నీవు ముందుగా నన్ను రక్షించు. ఈ ఉపనిషత్ జరిగేంతవరకు నా ఆరోగ్యాన్ని కాపాడు. నా శారీర పటుత్వం పోకుండ ఉండేటట్లు చేయి. మనస్సు ఈ విషయం మీదే నిలబడేటట్లు చేయి. గురువు చెప్పే శాస్త్రం నాకు అర్థమయ్యే విధంగా చూడు. గురువుగారిని కూడ రక్షించు. శాస్త్రం చెప్పే గురువుగారి మాటకు – శాస్త్రానికి అనుసంధానం జరగాలి. శాస్త్రబద్ధమైన విషయాలే ఆయన వల్లించాలి. అందువలన ఆయనను రక్షించు. ఎవరైతే ఇదంతా వింటున్నారో, శ్రుతి ధారణ చేస్తున్నారో వారిని రక్షించు. (ధాతారం).

శ్రుతి శ్రవణపరంగా వచ్చింది. కేవలం వినికిడి ద్వారానే ఈ జ్ఞానం లభిస్తుంది. (శ్రోతారం) శ్రవణపరంగానే ఈ వేదవిద్య అందినది. శ్రవణ సమయంలో సరిగ్గా విననట్లయితే ఆ దోషాలు తరువాతి వారికి (శిష్యులకు) అందే అవకాశమున్నది. వినేవారి శ్రవణశక్తి చక్కగా ఉండాలి. అక్షరదోషం లేకుండ ఛందోబద్ధంగా గ్రహించేటట్లుగా వారి శ్రవణశక్తిని ఇవ్వు, శ్రవణశక్తిని కాపాడు. ఇది అవశ్రోతారం. అవదాతారమ్ అంటే ఈ ఉపనిషత్ ఎవరైతే ఈ మంత్రాలను మాకు ఉపదేశిస్తున్నారో ఆయన్ని కాపాడు. మంత్రమనేది రక్షిస్తుంది, కాపాడుతుంది. అవధాతారమ్ ఎవరైతే ఈ మంత్రాలను ధారణశక్తిలో పెట్టుకుంటున్నారో వారిని కాపాడు. ఎవరైతే శ్రవణం చేస్తున్నారో వారు ఆ మంత్రభాగాలను పదేపదే మననం చేసుకుని దానిని ధారణ చేయాలి. ఆ మంత్రం మస్తిష్కంలో నిలబడిపోవాలి. వేదమంతటిని వారు ధారణలో పెట్టుకోగలగాలి. ధారణ చేసే వేదవేత్తలని మనం ధాతారం అంటాం. అటువంటి వారి ధారణశక్తి బాగా ఉండేటట్లుగా, మరచిపోయే అవకాశం లేకుండేటట్లుగా నీవు వారిని కాపాడు.

**అవానూచాన మవశిష్యమ్:** వేద పాఠశాలలో ప్రతి వాక్యము రెండుసార్లు చెబుతారు. అలా చెప్పడాన్ని

అనూచానమంటారు. స్వరబద్ధంగా నేర్చుకుంటారు. ముందు గురువు చెప్పేది విని, రెండవసారి గురువుతో పాటు స్వరం కలిపి స్వరబద్ధంగా పలకడాన్ని అనూచాన పద్ధతి అంటారు. ఎవరైతే అనూచాన పద్ధతిలో ఈ వేదాన్ని నేర్చుకుంటున్నారో అతడ్ని రక్షించు. అటువంటి శిష్యుడ్ని అవతు(రక్షించు).

**అవ పశ్చాత్తాత్ । అవ పురస్తాత్ । అవోత్తరాత్తాత్ । అవ దక్షిణాత్తాత్ । అవచోర్ధ్వాత్తాత్ । అవాధరాత్తాత్ ।**

అవ అంటే అవతు అని తెలుకున్నాం. నన్ను రక్షించు అని. పడమర నుండి ఏమైతే ఆకర్షిస్తున్నాయో వాటి నుండి నన్ను రక్షించు. దుష్టశక్తుల నుండి నన్ను కాపాడు. తూర్పునుండి ఆకర్షించే వాటి నుండి నన్ను రక్షించు. ఉత్తరం నుండి, దక్షిణం నుండి కలిగే ఆటంకాల నుండి నన్ను రక్షించు. పైనుండి, క్రిందినుండి కలిగే ఆకర్షణల నుండి అంటే వేద పఠనానికి నాకు ఆటంకాలు కలుగజేసే శక్తుల నుండి నన్ను రక్షించు. అన్ని దిక్కుల నుండి వచ్చే వ్యతిరేక శక్తులంటే వర్షము, గ్రీష్మము, చలి, భూకంపం, ఈ విధమైన ప్రకృతి వైపరీత్యాల వలన ఆటంకాలు కలుగవచ్చు. దోపిడిదొంగల వలన అవరోధం, మోసగాళ్ళు, వంచకులు, ఇటువంటి వారందరి నుండి మమ్మల్ని రక్షించు. వేదాధ్యయనం సక్రమంగా జరిగేటట్లు ఏ విధమైన అవరోధాలు లేకుండ చూడు, రక్షించు అని ప్రార్థిస్తున్నాము. పైనుండి పుణ్యం, క్రింది నుండి పాపం వస్తాయట. మాకు పాపపుణ్యాలతో పనిలేదు. ఏవైనా మనను బంధించే సంకెళ్ళే అటువంటి బంధనాలు. మనకు వద్దు. అజ్ఞానం కూడా వద్దు మాకు.

**సర్వతో మాం పాహి పాహి సమంతాత్ ।**

అన్ని విధాల మమ్ము రక్షించు. అన్నిటికి మూలం నా మనస్సే. నా మనస్సును కుదుటపరచి సానుకూల పరిస్థితులు కలుగజేయి. ఈ శాస్త్రం మీద నా దృష్టిని కేంద్రీకరింపజేయి, రక్షించు. ఆ ఆనందాన్ని దర్శించే అవకాశాన్ని మాకు కలుగజేయి.

**5. త్వం వాఙ్మయస్త్వం చిన్మయః । త్వం ఆనందమయస్త్వం బ్రహ్మమయః ।**

దీనిలో నాలుగున్నాయి. త్వ వాఙ్మయః । త్వం చిన్మయః అసి । త్వం ఆనందమయః అసి త్వం బ్రహ్మమయః అసి

త్వం వాఙ్మయః = జ్ఞానం

త్వం చిన్మయః = చిత్

త్వం ఆనందమయః = ఆనందం

త్వం బ్రహ్మమయః = నువ్వే ఆ బ్రహ్మవు

పరమాత్మని ఒక ప్రక్క సత్‌గాను, మరొకప్రక్క చిత్‌గాను దర్శించవచ్చు. చిత్ బదులుగా సత్‌గాను తీసుకోవచ్చు. నీవు జ్ఞానమయి ఉన్నావు. సత్‌వయి ఉన్నావు. నీవు ఆనందమై ఉన్నావు. ఆనందం అంటే అనంతమై ఉన్నావు. జ్ఞానం, సత్, అనంతము. **సత్యం-జ్ఞానం-అనంతం** బ్రహ్మ. ఇది తైత్తిరీయోపనిషత్‌లో వచ్చింది. బ్రహ్మ యొక్క నిర్వచనము ఇది. ఐతరీయంలో జ్ఞానం గూర్చి వచ్చింది **ప్రజ్ఞానం బ్రహ్మ** అని. ఆనందం అంటే లౌకిక ఆనందం, పారమార్థిక ఆనందం అని వస్తుంది. ఆనందం అనేది అనంతం. ఆనందం లౌకికంగా వచ్చినప్పుడు మూడు రకాలుగా ఉంటుంది – ప్రియము, మోదము, ప్రమోదము.

**ప్రియము:** దేనినయినా ఇష్టమైన దానిని చూసినంతనే మనకు ఆనందం కలుగుతుంది అది ప్రియము.

ఆ వస్తువును మనం స్వంతం చేసుకున్నప్పుడు అమితమైన సంతోషం కలుగుతుంది. దానిని **మోదమం**టారు. దానిని అనుభవంలోనికి తెచ్చుకున్నప్పుడు **ప్రమోదమం**టారు. ఇవి లౌకికమైన ఆనందాలు.

**ఆత్యంతికమైన** ఆనందము అనుభవంలోకి రాదు. దానివలననే మనకి ఆనందమనేది ద్యోతకమవుతున్నది అని శాస్త్రం చెబుతోంది. అదే ఆ బ్రహ్మ స్వరూపము. అదే మీయొక్క నిజస్వరూపము. **త్వం వాఙ్మయస్త్వం చిన్మయః. త్వం ఆనందమయః. త్వం బ్రహ్మమయః ॥**

**త్వం సచ్చిదానందా ద్వితీయోసి । త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి ।**

**సచ్చిదానందాః అసి । అద్వితీయః అసి.** సత్-చిత్-ఆనంద స్వరూపుడవు నీవే. **అద్వితీయోసి** నీవు ఒక్కడివే ఉన్నావు. **ఏకం-సత్యం:** సత్యమనేది ఒక్కటే. లౌకికమైన దృష్టితో చూసినట్లయితే అది అనేకంగా కనిపిస్తోంది. మాయాదృష్టితో చూసినట్లయితే, ప్రాపంచిక దృష్టితో చూసినట్లయితే అనేకంగా కనిపిస్తుంది. పారమార్థిక దృష్టితో చూసినట్లయితే **ఏకం-సత్యం-సారం**. అంటే సత్యమనేది ఒక్కటే. సచ్చిదానంద అద్వితీయోసి అంటే సత్యమనేది ఒక్కటే. **త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి:** నీవు ప్రత్యక్షంగా ఉన్నావు. ఇదం-ఇదం అని చెప్పేదంతా ప్రత్యక్షం అని. నీవు నిజంగా చూడగలిగినట్లయితే నా యొక్క స్వరూపతః, నా నిజ స్వరూపంగా నాలోనే ఉన్నావు. శాస్త్రం తెలియనప్పుడు భగవంతుడు వేరు, నేను వేరు అని భావిస్తాము. అందువల్ల భగవంతుడి కోసం బయట వెదుకుతూ ఉంటాము. అలా ఎంత వెదికినా ఆయన లభించడు. వెదకడం మొదలుపెడితే అది ఒక వస్తువుగా మనకు ద్యోతకమవ్వాలి. ఆ విధమైన భావనలో ఉన్నట్లయితే అది నీకు ఎన్నటికీ దొరకదు **(తద్ దూరే తద్వంతికే).** స్థూలబుద్ధితోటి భగవంతుడున్నాడు అనుకుంటే మనకు దొరకడు. బహిర్ముఖంగా ఒక ఆకారంలా కనిపించాలని మనం ఎన్ని పూజలు చేసినా అసలైన స్వరూపం మనకు లభించదు. అంతర్ముఖత తోటే లభ్య మవుతుంది. అది ఎక్కడో లేదు, అది మీరే. మీరే ఆ స్వరూము. **(తదంతరస్య సర్వాశ్య తత్ సర్వస్యచ బాహ్యతః)** ఈశావాస్యంలో చైతన్యం శరీరమనే ఈ పంజరంలో బంధీగా లేదు అని వస్తుంది. లోపలంతటా ఉన్నట్లుగా ఉంది. కాని బయటా ఉంది. అంటే లోపల, బయట అంతా చైతన్యమే ఉన్నది. అది ఎలాగ అంటే అంతటా ఆకాశం ఉన్నది. ఇంటా బయటా. అంటే ఆకాశం (space) అంతటా ఉంది. ఆకాశం లోనే ఈ జగత్తంతా నిండివుంది. అన్నిటిని ఇముడ్చుకునేదే ఆకాశమంటే. ఆత్మ అంటే ఇక్కడ ఉంది అని కాదు. అంతటా ఉన్నది. అదే నువ్వు అని తెలుసుకో. నీవెప్పుడైతే చూడడం మొదలు పెట్టావో ఆ దివ్యస్వరూపం నీవే.

**త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వం జ్ఞానమయో విజ్ఞానమయోసి ।**

నీవు ప్రత్యక్షమైన బ్రహ్మవి. జ్ఞానానివి, విజ్ఞానానివి నీవే. జ్ఞానమంటే సగుణ ఈశ్వరుడు, నిర్గుణ ఈశ్వరుడు అని రెండున్నాయి. జ్ఞానమంటే సగుణ ఈశ్వరుడు. విజ్ఞానమంటే నిర్గుణ ఈశ్వరుడు. సగుణ ఈశ్వరుడు నీవు అనేక రూపాలుగా కనిపిస్తున్నావు. విజ్ఞానమంటే ఉన్నది ఒక్కటే సత్యం -ఏకం - సారం సత్యమొక్కటే. పండితులు మాత్రం అనేకంగా చెబుతారు. **అంతర్ బహిశ్చ తత్ సర్వం వ్యాప్య నారాయణ స్థిత.** వ్యాప్యంగా ఉన్నది నారాయణుడే.

**నమస్తే వాయో త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి.**

వాయుదేవతా నీకు నమస్కారం. వాయురూపంగా నీవు అంతటా ఉన్నావు. స్పర్శ మాత్రంగా నీవు మాకు

తెలుస్తున్నావు. అది కంటికి గోచరించేది కాదు. ఇలా భగవత్ దర్శనం అంతటా మనకు తెలుస్తుంది కాబట్టి త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి. జ్ఞానంగాను ఉన్నావు. విజ్ఞానంగాను ఉన్నావు.

**6. సర్వం జగదిదం త్వత్తో జాయతే । సర్వం జగదిదం త్వత్తస్తిష్ఠతి । సర్వం జగదిదం త్వయి లయమేష్యతి। సర్వం జగదిదం త్వయి ప్రత్యేతి ।**

త్వత్ అంటే నీ నుంచి కనిపించే ఈ సమస్త చరాచర వస్తువులన్నీ కూడ నీనుంచే పుడుతున్నాయి. జగత్కారణం నీవే. నీ వలననే ఈ జగత్తంతా నిలబడుతోంది. జీవుల ఆకలి తీర్చటం కోసం అన్నం సృష్టించావు. ఈ జీవులన్నిటికి జీవనాధారం కల్పించావు. అందువలన స్థితికారకుడవు నీవే. సర్వం నీయందే లయమై పోతోంది. జగత్తంతా మొదట దృగ్గోచరంగా ఉన్నది, కనిపిస్తోంది, వినిపిస్తోంది. పంచ జ్ఞానేంద్రియాలకు గోచరమవుతోంది. ఆ గోచర మవుతున్న ప్రపంచమంతా కూడ మొదట సూక్ష్మ పంచభూతాలుగా ఉంది. గోచరం కాని పంచభూతాలుగా సూక్ష్మ పంచభూతాలు. పంచీకరణము జరిగి ఇవన్నీ స్థూలంగా ఏర్పడ్డాయి. ప్రళయంలో జరిగినప్పుడు ఇవన్నీ సూక్ష్మంగా వెళ్ళిపోతాయి. కనబడకుండా పోతాయి. దీనిలో అయిదున్నాయి. పృథ్వి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం. ఇవి మొదట కంటికి గోచరం కాని stage లో ఉన్నవి. మళ్ళీ ప్రళయంలో అవి కూడ అదృశ్యమయి ఏమి గోచరించడం లేదు. అన్నీ నీలో లయమై పోయాయి. బీజరూపంలోనే ఉంది తప్ప మరొకటి లేదు. ఇలా రెండు stages వ్యక్తం – అవ్యక్తం. ఆకాశం, వాయువు, అగ్ని, నీరు, పృథ్వి. ఇవన్నీ కూడా నీవే. నీ స్వరూపమే. ఇవన్నీ నీనుండే వస్తున్నాయి.

**త్వం భూమిరాపోనలోనిలో నభః । త్వం చత్వారి వాక్పదాని ।**

ఈశ్వరుడు ఈ జగత్తుకి భిన్నంగా లేదు. ఈశ్వరుడంటే ఈ జగత్తే అని చెప్తారు. అలం–న వదతి చాలు అని చెప్పదు అగ్ని. ఆజ్యం సమర్పించినప్పుడు చాలు అనదు. అనిలం– ననిలయం భవతి. దీనికి ఇల్లు వాకిలి లేదుట. కాబట్టి అది అంతటా సంచరిస్తూ ఉంటుంది. **మాతరిష్వ** అని మరియొక పేరు. నభః అంటే కాంతి. స్వయంప్రకాశి కాదు. ఆత్మ సహాయంతో ప్రకాశిస్తుంది. ఈ సమస్తమయినటువంటి భూతాలను సృష్టించి వాటి యొక్క ధారణ కూడ నేనే చేస్తున్నాను. ఆకాశం సమస్తమైన space అదే ఆయన యొక్క స్వరూపం.

గణపతి రూపాలలో రెండు రకాల స్వరూపాలు చూస్తున్నాము. 1) సగుణాకారం 2) నిర్గుణాకారం. దీనిలో నిర్గుణమైనటువంటి ఆ పరబ్రహ్మాన్ని మనం ఆస్వాదిస్తూ గణపతిలో ఆ పరబ్రహ్మాన్ని చూస్తూ రకరకాలై నటువంటి గుణాల గురించి తెలుసుకుంటున్నాము.

**త్వం చత్వారి వాక్పదాని.** నీవు ఆ నాలుగు పదాలు కలిగినటువంటి ఆ వాక్కువి నీవే. వేద వాఙ్మయమంతా నాలుగు పదాలతో కూడివుంది. చత్వారి వాక్పదాని. ఈ నాలుగు పదాలు ఏమిటి? ఋగ్మంత్రంలో విశ్లేషణ ఉన్నది. మొత్తం వాఙ్మయమంతా నాలుగు పదాలతో ఇమిడివుంది. ఆ నాలుగు పదాలలో ఒకటి మాత్రం మనందరికి తెలుస్తుంది. మిగిలిన మూడు పదాలు గుహ్యంగా ఉన్నాయి. అవి కేవలం యోగులకు మాత్రమే లభ్యమవుతాయి.

బ్రహ్మదేవుడి వద్దకు వెళ్ళి వేదాలు చాలా విస్తారంగా ఉన్నాయి, వాటిని తెలుసుకోవడం చాలా కష్టంగా ఉన్నది అంటే బ్రహ్మదేవుడు దేవతల మీద జాలి తలసి ఆయన నోట్లో నుంచి మూడు పదాలు అలవోకగా

వచ్చాయట. వాటిని **వ్యాహృతులు** అని చెప్పారు. భూ–భువః–సువః. ఆ మూడింటిని కూడ చెప్పలేమన్నారు. వాటిని అకార–ఉకార –మకారములు చేసి వాటిని సంధిగా ఓంకారమనే పదాన్నిచ్చాడు. ఈ ఓం అనేది అందరికి తెలుసు. భూ–భువ–సువ అన్నవాటి గురించి తెలియదు. ఈ వ్యాహృతులు గుహ్యంగా ఉన్నాయని ఋగ్మంత్రం చెపుతోంది.

ఇవే కాకుండ సంస్కృత వాఙ్మయంలో నాలుగు రకాల పదాలతో ఉన్నదట. 1) నామ (noun) 2) అఖ్యాత (verb) 3) ఉపసర్గ (preposition) 4) అవ్యయము (indeclinables) అనే నాలుగు పదాలతో నిండి వున్నది.

నామ noun అంటే నామవాచకము అఖ్యాత– క్రియాపదం verb ఉపసర్గ అంటే విభక్తి preposition. **నిపాత** అంటే **అవ్యయము** అంటే indeclinables ఇవి విభక్తులుగా మారవు. అన్ని విభక్తులలోనూ వాటిని అలాగే వాడాలి. వ్యాకరణపరంగా నాలుగు విభాగాలుగా చేయవచ్చు. మంత్ర భాగానికి వెళ్ళినట్లయితే అందులో కూడా నాలుగున్నాయి. 1) మంత్రము – మనం ఉచ్ఛారణ చేసేది. 2) కల్పము – మంత్రం చేసే విధానము. చేసే పద్ధతిని కల్పము అంటారు. 3) బ్రాహ్మణము – మంత్రం గురించి వ్యాఖ్యానము. ఓంకారము గురించి మాండూక్యంలో విస్తారంగా వ్యాఖ్యానమున్నది. 4)వ్యవహారభాష –మంత్రం గూర్చి చెప్పుకోవడానికి లౌకికమైన భాష మాట్లాడవలసి వస్తుంది. అదే వ్యవహార భాష. ఈ నాలుగు పదాలతోటి ఒక మంత్రం యొక్క విస్తారణ జరుగుతుంది. కాబట్టి ప్రతి విషయము, ప్రతి అంశము కూడ నాలుగు పదాలతో, విషయాలతో ఇమిడివున్నది అన్నట్లుగా చెప్పారు.

ఆధ్యాత్మంలో నేను మాట్లాడే మాట మీకు వినిపిస్తోంది అన్న విషయం అందరికి తెలుసు. కాని ఈ మాట బయటకు వచ్చేలోపల శక్తులు పనిచేస్తున్నాయి. ఆ శక్తుల ప్రయత్నమే నా నోటిలో నుండి వచ్చేమాట. మనకు తెలియకుండ అంతఃకరణలో మూడు శక్తులు పని చేస్తున్నాయి. 1) **పరా**శక్తి. ఇది మూలాధారం నుండి ప్రారంభమవుతుంది. వెన్నెముక చివరిపూస నుండి మొదలవుతుంది. మాట అవ్యక్తంగా బీజరూపంలో **పరాశక్తి** దగ్గర మొదలయి **పశ్యంతి**కి వెళుతుంది. **పశ్యంతిశక్తి** నుండి ఒక shape తీసుకుంటుంది. దానికి ఇక్కడ పూర్తి shape రాదు. ఒక విధమైన emotions తో భావనలు మాత్రమే ఉంటాయి.

**పశ్యంతిశక్తి** అన్నది **నాభి** దగ్గరకు ఉంటుంది. అంటే మాట **మణిపుర** అనే చక్రంలోకి వస్తుంది. తరువాత అది హృదయంలోకి వస్తుంది. **అనాహత చక్రం**లోనికి వచ్చి అక్కడ అది మాటను అవ్యక్త రూపంలోకి మారుస్తుంది. ఇక్కడ **మధ్యమశక్తి** ఒక మాటగా మారుతుంది. బయటకు రాదు గాని mind దానిమీద ప్రసరించి ఒక మాటగా translate చేస్తుంది. ఆ emotions ని మాట క్రింద మారుస్తుంది. గొంతు దగ్గర **విశుద్ధి** అనే చక్రం ఉంటుంది. ఈ చక్రంలో ప్రవేశించి అది పూర్తిగా మాట క్రింద బయటకు వస్తుంది. ఇలా నాలుగు రకాల processలు జరిగి ఒక మాటగా బయటకు వెలువడుతోంది. మాటగా వ్యక్తమవటం **వైఖరి** శక్తివల్ల జరుగుతుంది. చత్వారి వాక్పదాని. నాలుగు రకాలయిన processలు గా నీవు కనిపిస్తున్నావు గాని నాలుగు నీవే. ఈ process ఏదీ మాకు తెలియడం లేదు. మాట మాత్రం వినిపిస్తోంది. ఆ మాట నీవే. లోపల వుండేటటువంటి నాలుగు రకాల శక్తులు **పరా, పశ్యంతి, మధ్యమ, వైఖరి** అనేటటువంటి నాలుగు శక్తులు నువ్వే అన్నట్లుగా చెబుతున్నారు.

మణిపుర నాభిస్థానంలోనికి వచ్చినప్పుడు ఆభావాలు అవ్యక్తంగా emotions unmanifest formలో ఉంటాయి. అక్కడ నిజమై నటువంటి మాట మనం మాట్లాడినప్పుడు స్పందిస్తుంది. కాబట్టి ఒక మనిషి నిజం చెబుతూంటే ఈ నాభి ప్రాంతం స్పందిస్తుందని చెబుతారు. అందుకని మంత్రం చెప్పేటప్పుడు, chanting చేసేటప్పుడు ఇక్కడ ధ్యానం పెట్టి మీరు చేసినట్లయితే అప్పుడు correct గా ఉచ్చారణ వస్తుంది. ఓంకారం చేసేటప్పుడు నాభి నుండి రావాలి. నాలుక నుండి కాకుండ నాభి ప్రాంతం నుండి వచ్చినట్లయితే అది సరైనటువంటి స్వరాన్ని అందుకుంటుందని శాస్త్రం చెబుతుంది. ఈ నాలుగు మనకు **లలితా సహస్రనామం**లో 132వ వాక్యంలో ఉన్నది.

## 7. త్వం గుణత్రయాతీతః

నీవు గుణాలకు అతీతమైన వాడవు. అంటే ఈ భగవంతుడు తనలోని మాయ అనేటటువంటి శక్తి వలన మొత్తం సృష్టినంతటిని చేశాడు. ఈ మాయ అనేది తిగుణాత్మకం మాయ. మాయలో మూడు గుణాలున్నాయి. సత్వ, రజో, తమో గుణాలు. ఈ మాయ నుండి వచ్చిన సృష్టి కూడ మూడు గుణాలతో ఉన్నది. ఈ మాయ నుండి మూడు ఉత్పన్నమయ్యాయి. ఈశ్వరుడు ఉత్పన్నమయ్యాడు. రెండవది జీవుడు, మూడవది కనిపించే ఈ జగత్తంతా ఉత్పన్నమయ్యింది. ఈశ్వరుడ్ని చూస్తే సత్వగుణ ప్రధానుడు. జగత్తును చూస్తే తమోగుణ ప్రధానంగా ఉన్నది. జీవుడ్ని చూస్తే రజోగుణ ప్రధానంగా ఉన్నాడు. ఎల్లవేళలా ఏదో ఒకటి చేయాలనే క్రియాకలాపం మీద ఆసక్తిని చూపిస్తూ ఉంటాడు జీవుడు. కాబట్టి ఈ జీవుడు రాజసికగుణంతో ఉన్నాడు. ఈ విధంగా త్రిగుణాత్మకం మాయ.

మరి ఓ గణనాథా! నీకు ఏ గుణాలున్నాయి? నీవు గుణాలకు అతీతమైనవాడివి. అంటే ప్రాతిభాసిక సత్యము, వ్యవహార సత్యము, పారమార్థిక సత్యము. నీవు పారమార్థిక సత్యంలో ఉన్నావు. అంటే అదంతా నీవే. నీవు తప్ప అన్యంగా మరొకటి లేదు. ఈ మాయకు అతీతంగా ఉన్నావు. వ్యవహార సత్యంలో ఉన్నట్లయితే ఏదో ఒక గుణానికి లోబడి ఉండాలి. నీవు గుణాలకు లోబడి లేవు కాబట్టి నీవు వ్యవహార సత్యంలో లేవు. పారమార్థిక సత్యంలోనే ఉన్నావు. జ్ఞాని విషయంలో తీసుకున్నట్లయితే జ్ఞాని కూడ గుణాలకు అతీతంగా ఉంటాడు. అంటే త్రిగుణాలకు అతీతంగా ఉంటాడు జ్ఞాని. వ్యవహారం చేస్తూనే ఉంటాడు కాని ఆయన ఆత్మలో ఉంటూ ఉంటాడు. నేను ఏ గుణాలకు లోబడి లేను. ఏ వ్యవహారంలోను, పాపపుణ్యాలలోను నాకు సంబంధం లేదు. ఆ దృష్టితో ఉంటాడు కాబట్టి అతడు త్రిగుణాలకు అతీతతంగా ఉంటాడని జ్ఞాని యొక్క స్వరూపం చెప్పారు.

## త్వం అవస్థాత్రయాతీతః

మూడు అవస్థలకు అతీతంగా ఉన్నాము. 1) జాగ్రదావస్థ 2) స్వప్నావస్థ 3) సుషుప్తి అవస్థ అని మూడు అవస్థలున్నాయి. మూడు అవస్థలకు అతీతంగా ఉన్నావు. పారమార్థిక స్థితి ఏదయితే ఉందో అది అవస్థలకు అతీతంగా ఉన్నది. నేనే ఆ ఆత్మని అనే అహం బ్రహ్మ-అస్మి అనేటటువంటి పారమార్థిక స్థితి అవస్థలకు అతీతంగా ఉంది. త్రిగుణాలకి అతీతంగా ఉన్నావు. స్వప్నంలో ఉన్న అవస్థ జాగ్రదావస్థలో చెల్లవు. జాగ్రదావస్థలోనివి స్వప్నావస్థలో చెల్లవు. ఇక్కడి అనుభవాలు అక్కడ చెల్లవు. అక్కడి అనుభవాలు ఇక్కడ చెల్లవు. కాబట్టి ఇక్కడ మనకి ఈ వ్యవస్థలలో జరుగుతున్న సమస్థ అనుభవాలు కూడ స్వప్నంలోను,

జా(గ్రదావస్థలోకి మనకి వీలు కావడం లేదో ఈ జా(గ్రదావస్థకి మించినటువంటిది పారమార్థిక స్థితి, సుషుప్తి గాని.

అక్కడ మనకే అనుభవాలుండవు. (ప్రస్ఫుటంగా మనకద్వైతం కనిపిస్తోంది కదా. అద్వైతం అంటారేమిటి అంటే మీకు స్వప్నంలో ఆ అవస్థ నిజమే అనిపిస్తుంది గాని జా(గ్రదావస్థకి వస్తే అది నిజం కాదని (త్రోసిపుచ్చేశారు. అదేవిధంగా ఇక్కడ ఉండేటటువంటి సమస్త అనుభవం కూడ పారమార్థిక సత్యం దృష్ట్యా అది సత్యం కాదు అనేటటువంటి అవస్థా(త్రయాతీతుడవు నువ్వు. నీవు ఈ అవస్థలకు అతీతంగా ఉన్నావు. అవస్థా(త్రయా సాక్షి. ఈ మూడవస్థలకు సాక్షిగా ఉన్నావు. దానిని కేవలం చూస్తున్నాడు తప్పితే వ్యవహారం చేయడం లేదు. అవ్యవహారి. ఈ ఆత్మ సమక్షంలో ఈ జగత్తు తన విధివిధానాలను నిర్వర్తిస్తుంది. అవస్థా(త్రయ సాక్షి ఇది భగవంతుని యొక్క లక్షణం.

**త్వం దేహ(త్రయాతీతః**

హే గణేశా! నీవు మూడు దేహాలకి అతీతంగా ఉన్నావు. మనకు మూడు దేహాలున్నాయి. కారణదేహము, సూక్ష్మదేహము, స్థూల దేహము. నీవు ఏ దేహానివి కాదు. నీవు ఆ పారమార్థికమైన సత్యానివి కాబట్టి ఈ సుషుప్తి అవస్థలోను లేవు. సుషుప్తి కారణ శరీరం వలన ఏర్పడుతుంది. స్వప్నం సూక్ష్మశరీరం వలన ఏర్పడుతుంది. ఇప్పుడు జా(గ్రదావస్థలో మనం అనుభవిస్తున్న సమస్థ అనుభవాలు కూడ స్థూలశరీరం వలన ఏర్పడుతున్నాయి. ఈ మూడు శరీరాలు కూడ నీవు కావు కాబట్టి మూడు అవస్థలు లేవు. అంటే నీవు దేహానికి అతీతమైన వాడవు.

జీవుడి విషయంలో భక్తిని మూడు దశలలో చెప్పవచ్చు. మొదటి దశలో దేవుడ్ని తనలోనే (ప్రతిష్టించుకున్నాడు. ఎక్కడో ఉన్న భగవంతుడ్ని తను చేరుకోలేడు కాబట్టి భగవంతుడుకి తన మనస్సులోనే గుడి కట్టి పూజిస్తున్నాడు. ఈ శరీరాన్ని ఒక దేవాలయం (క్రింద వాడుకుంటున్నాడు. ఇది మొదటి దశ.

రెండవదశలో శా(స్త్రం దేవాలయంలోనూ, నీలోనూ మా(త్రమే దేవుడు ఉన్నాడనుకోకు. దేవుడనేవాడు అంతటా ఉన్నాడు. మీరు చూసినా, విన్నా, అనుభవించినా అంతా భగవంతుడే. భగవంతుడు మీకు భిన్నంగాలేడు. అంతా ఆ భగవన్మయమే. అంతర్యామిత్వము అంటారు దీనిని.

మూడవదశలో శా(స్త్రం మళ్ళీ అంటుంది. నిజానికి ఈ దేహాలు, లోకాలు, విశ్వమంతా ఆ భగవంతుని లోనే ఉంది. అది పారమార్థిక స్థితి. భగవంతుడు అధిష్టానము. ఆయన విశ్వాధారం. జగత్తుకే ఆధారము దేవుడు. ఈ స్థితిలో దేహాన్ని కూడ దాటి వెళ్ళిపోతారు. దేహాతీతః. మూడు దేహాలను దాటిపోయి, ఆ పారమార్థిక స్థితిలో అంతటా భగవంతుడ్ని దర్శిస్తారు. కాబట్టి **త్వం దేహ(త్రయా తీతః**. నీవు దేహానికి అతీతంగా ఉన్నావు.

**త్వం కాల(త్రయాతీతః**

కాలానికి అతీతంగా ఉన్నావు (ఒక కుండ తీసుకుందాం. కుండ – మట్టి విశ్లేషణ చేద్దాం. కుండ తయారుకాక ముందు మట్టి ఉంది. కుండగాను మట్టి ఉంది. కుండ పగిలిపోయినా మట్టి ఉంది. కుండకి date of manufacture ఉంది, date of expirjá ఉంది. కాని మట్టికేముంది? మట్టికి కాలమంటూ ఏమీ లేదు). కాబట్టి ఈ విధంగా భగవంతుడు కాల(త్రయాతీతుడు. (త్రికాలేపి తిష్టతి. హే భగవాన్ నీవు అన్ని కాలాలలోను ఉంటూ, కాలానికి అతీతంగా ఉన్నావు. కాలమే నీనుండి వచ్చింది. ఆకాశానికి–కాలానికి ఒకదానికొకటి అవినాభావ

సంబంధమున్నది. Space and time అంటారు. కాబట్టి ఆకాశముతో పాటు కాలము పుట్టింది. ఈ ప్రదేశము ఈ టైంలో ఇలా ఉందటే దీనికొక సంబంధం ముంటుందన్నమాట. ఈ దేహాలు–అవస్థలు–కాలాలు ఇవన్నీ కూడ నీనుండే వస్తాయి. నీయొక్క స్వరూపమే సుమా! త్వం కాలత్రయా తీతః. కాలానికి అతీతంగా ఉన్నావు.

వ్యవహారంలోకి వచ్చేసరికి జీవి ఎలా చేస్తాడంటే ప్రస్తుతంలో జీవించడు. ఈ క్షణంలో ఉంటూ గడిచిన విషయాల గురించి బాధపడడమో, లేదా భవష్యత్తు ఎలా ఉంటుదో అనే బెంగతో ఈ గడుపుతున్న క్షణాన్ని పాడుచేసుకుంటున్నాడు. నీవు చూస్తున్నదంతా భగవంతుడ్ని అన్న విషయాన్ని మనం మనస్సులో దృఢంగా ఏర్పరచుకోవాలి. ఏది చూస్తున్నా అది భగవంతుడే. దాన్ని గట్టిగా పట్టుకున్నట్లయితే ప్రస్తుతంలో జీవించడం బాగా తెలుస్తుంది. భగన్మయమైన ఈ క్షణాన్ని నేను జారవిడుచుకోకుండా ఆనందంగా గడపాలి. అలా బ్రతకడమేమిటి అంటే అదే భగవంతుడు. ప్రస్తుతం మీరు అనుభవిస్తున్న ఈ క్షణమే భగవంతుడు. గడిచిపోయిన కాలం తిరిగిరాదు. Future అనేది మనకు తెలియదు ఎలా ఉంటుందో. అందువలన చాలా మంది ఆ బాధతో ప్రస్తుతాన్ని పాడు చేసుకుంటారు. కాబట్టి జీవుడు ఎదురుగుండా ఉండేటటువంటి భగవంతుడ్ని కూడ చూడలేకపోతున్నాడు. ఆయనే ఈ జగత్తుగా ఉన్నాడు. కాబట్టి ప్రస్తుతాన్ని మీరు ఆనందంగా దైవీభావంతో అనుభవించండి అన్నట్లుగా చెబుతారు.

**త్వం మూలాధారస్థితోసి నిత్యమ్**

ఈ మూలాధారమనేది వెన్నులోని ఆఖరిపూస. అక్కడినుండే శక్తి అంతా ఉద్భవిస్తుంది. ఆ మూలాధారంలో ఆ శక్తి రూపంగా నీవు ఉన్నావు. ఆ మూలాధారంలో శక్తిరూపంగా ఊహించుకుంటూ ధ్యానం చేయాలి. అలా ధ్యానం చేస్తూ ఉంటే శక్తిని నిలబెట్టుకునే శక్తి వస్తుంది. ఆ ధారణ వలన వస్తుంది.

దేహం ఒక క్షేత్రమని భగవద్గీతలో చెప్పాడు. నేనే క్షేత్రజ్ఞుడను అని చెబుతాడు. మూలాధారంలో ఉన్నాడని, హృదయంలో ఉన్నాడని, different places లో ఉన్నాడని ఉపాసనాపరంగా చెబుతారు. Body లో 7 points ఉన్నాయి. వాటిని ఏడు చక్రాలుగా కూడా వర్ణిస్తారు. అవి –

మూలాధారము – వెన్నుపూస
మణిపుర – నాభి
స్వాధిష్టానం – పొత్తికడుపు
అనాహత – హృదయం
విశుద్ధి – గొంతు
ఆజ్ఞాచక్రం – భృకుటి
సహస్రారం – బ్రహ్మరంధ్రం
ఇవన్నీ శక్తిపాతాలు, స్థానాలు.

ఒక్కొక్క స్థానంలోను శక్తి ఉంటుందని శాస్త్రం చెబుతుంది. మనస్సును నిలిపి ఆయాశక్తులపై కేంద్రీకరించి భగవంతుడ్ని ధ్యానం చేసినట్లయితే మీకు ధ్యానం బాగా నిలుస్తుంది. ఈ ధ్యానం అంతఃకరణ శుద్ధికి చిత్త వైశాల్యతకి బాగా ఉపకారిగా ఉంటుంది.

**త్వం శక్తిత్రయాత్మకః**

మూడు శక్తులు నీవే. మాయాశక్తి నుండే ప్రకృతి అంతా వచ్చింది. ఈ మాయాశక్తి మూడు రకాలయిన అంశాలతోటి ఉంటుంది. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తి. ముందుగా మనకొక కోరిక కలుగుతుంది. చేయాలనే సంకల్పం ఒక ఆలోచన ఆ సంకల్పానికి సంబంధించినటువంటి జ్ఞానాన్ని మనం సంపాదించుకుని దాన్ని చేయాలని మనం ఆ క్రియలో ఉంటాము. సంకల్పము ఇచ్ఛాశక్తి.-సంకల్పమునకు సంబందించిన విషయసేకరణ జ్ఞానశక్తి-సంకల్పమును క్రియగా మార్చడము క్రియాశక్తి. కాబట్టి ఇచ్ఛాశక్తి-జ్ఞానశక్తి-క్రియాశక్తి.

ఇచ్ఛాశక్తి అనేది అంటే కోరికలు ఉండాలా, ఉండకూడదా అంటే ధర్మబద్ధమైన కోరికలు ఎన్నయినా ఉండవచ్చు. ధర్మానికి విరుద్ధం కానటువంటి కోరికలు ఎన్నయినా ఉండవచ్చు. అటువంటి కామాన్ని నేను అని చెబుతున్నాడా భగవంతుడు భగవద్గీతలో. ఈ భూతాలలో ఉండేటటువంటి ధర్మసమ్మతమైన కోరికను నేను అని భగవంతుడే చెబుతున్నాడు. ఆ భగవంతుడికే కోరికలున్నాయని ఐతిరేయంలోను చాందోగ్యంలోను వచ్చింది. భగవంతుడు ఒంటరిగా ఉన్నాడట. ఏమిటి నేనొక్కడినే ఉన్నాను, నాకు తోచడం లేదు... ఏదయినా సృష్టి చేయాలనుకున్నాడు. ఆయన సృష్టించాలని సంకల్పం చేశాడట. ఆయన సంకల్పించుకోగానే ఈ సృష్టి అంతా వచ్చింది. **సోకామయత బహుస్యాం ప్రజాయేయేతి**

**త్వాం యోగినో ధ్యాయంతి నిత్యమ్**

యోగులు, సత్పురుషులు మొదలైన వారంతా నిన్ను అనునిత్యము ధ్యానిస్తున్నారు. నిర్గుణుడవు నిరాకారమైన వాడవు. సగుణమైన నీ ఆకారాన్ని స్మరిస్తూ యోగులు ఉన్నతమైన శిఖరాలను అందుకుంటున్నారు.

**త్వం బ్రహ్మా త్వం విష్ణుస్త్వం రుద్రస్త్వమింద్రస్త్వమగ్నిస్త్వం వాయుస్త్వం సూర్యస్త్వం। చంద్రమాస్త్వం బ్రహ్మ భూర్భువః స్వరోమ్ ।**

సృష్టి చేసినటువంటి చతుర్ముఖ బ్రహ్మవు నువ్వు. నీవు బ్రహ్మవై ఉన్నావు. చతుర్ముఖ బ్రహ్మవి నీవే. ఈశ్వరుడవు నీవే, ఇంద్రుడివి, అగ్నివి, వాయువువి, సూర్యుడివి, చంద్రుడివి నీవే అయివున్నాయి. ఇన్ని ఆకారాలతో ఉన్నా నువ్వు నిజానికి నిరాకార బ్రహ్మవి. అన్నీ నీవే అయివున్నావు. ఆ గణపతిగాను నీవే. ఆ గణపతికి ఈ అన్ని లక్షణాలను ఆపాదిస్తున్నావు. ఈ రూపాలన్నీ గణపతిగా ఉన్నాయి. **భూః భువః సువః** ఈ మూడు వ్యాహృతులు నీవే. **ఓం** అనేటటువంటి మూడు వ్యాహృతుల సమ్మేళనము **అకార-ఉకార-మకారాలు** సమ్మిళతమైన ఓంకారము. ఆ ప్రణవానివి నీవే. లోకాలు, లోకపాలకులు అంతా నీవే. నీవు కానిదంటూ మరొకటి లేదు. ఈ విలాసమంతా నీనుండే వస్తోంది. ఆ భూః భువః సువః ఆ లోకాలు, లోకపాలకులు, లోకాలు అంతా కూడ నీవే.

నామరూపంగా చూస్తే అనేక నామాలు నీకు. వారికి వారివారి విధులు ఉన్నవి. కాని అందరిలోను ఉన్న స్వరూపం మాత్రం ఒక్కటే... అదే నీవు (ఉదా: బంగారం విడివిడిగా చూస్తే అనేక ఆభరణాలు. వాటిలో ఉన్నది మాత్రం బంగారమే. స్వరూపతః ఆభరణాలు. మూలం మాత్రం బంగారమే). చైతన్యంగా ఉన్నది ఒక్కటే. నామం, రూపమే కాని చైతన్యంగా, ఆత్మ మాత్రమే ఉన్నది ఇంద్రుడు, వరుణుడు, అగ్ని, వాయువు, యముడంటారు. ఇలా అనేక నామాలతో పిలుస్తారు. మాతరిష్వ అంటే వాయువు, నానాగా కన్పిస్తున్నా ఆత్మ ఏకం-సత్యమొక్కటే.

**ఏకం సత్ విప్రా బహుదా వదంతి**. ఇది ఋగ్మంత్రం. పండితులు మాత్రం అనేకంగా చూస్తూ ఉంటారు. వాళ్ళు చేసే విధి విధానాలను బట్టి రకరకాలైన నామాలు, రూపాలు, రకరకాలైన నామాలతో పిలుస్తారు. ఒకే సత్యాన్ని అనేకంగా పిలుస్తున్నారు. వ్యవహారంలో అనేకంగా కనిపిస్తాయి కాని పారమార్థికంగా ఒకటే సత్యం. **త్వం బ్రహ్మాసి త్వం విష్ణు అసి** అని రకరకాల నామాలు, రూపాలు చూపించి అన్ని నువ్వే సుమా అని చెబుతారు.

**8. గణాదిం పూర్వముచ్చార్య వర్ణాదీం స్తదనన్తరమ్ । అనుస్వారః పరతరః । అర్ధేందు లసితమ్ । తారేణ ఋద్ధమ్ । ఏతత్తవ మనుస్వరూపమ్ ।**

మహాగణపతి మంత్రం ఎలా నిర్మాణం జరిగిందని మంత్రం గురించి వర్ణన. గణాదిం పదంలో మొదటి అక్షరం **గ** తీసుకున్నారు. **అనుస్వర గ** తరువాత సున్న కలపాలి – గం అనే పదం వస్తుంది. **అర్ధేందు లసితమ్.** అప్పుడు అనునాసిక శబ్దంతో పలకాలి. అనునాసిక లో పంచమాక్షరం వస్తుంది. మకారంతో కాకుండ ఙ శబ్దంతో కూడి పలకాలి. దీనిని nasal sound అంటారు. చంద్రబిందువుతోటి నీవు అక్కడ నివసిస్తున్నావు. కల్పం అంటే అది పలికే విధానం. **తారేణ రూపమ్.** తార అంటే ఓంకారం. ఓం కారము తోటి నీవు బాగా వృద్ధి పొందు తున్నావు. ఓంకారంతోటి అలంకరింప బడ్డావు. ఇదంతా అనుస్వరూపము. అదే నీ స్వరూపము. గం ఓం ముందు పెట్టి **ఓం గం గణాధిపతయే నమః.**

**గకారః పూర్వరూపమ్:** గకారమంటే గ్‌కి అకారం కలిపితే గ వస్తుంది. అనుస్వర అంత్యరూపమ్ గ తరువాత సున్న పెట్టాలి.

**బిందురుత్తర రూపమ్ నాదః సంధానం:** అంటే చంద్ర బిందువు దాని మీద వేసి తరువాత ఓంకారంని దానితో సంపుటీకరణం చేయాలి. దానితో ఓం సంధిని చేసినట్లయితే ఆ మంత్రం పూర్తిగా ఓం గం అని వస్తుంది.అనునాసికతో ఙ గా పలకాలి. పంచమాక్షరం తోటి అనుస్వరం పలకాలి. పంచమాక్షరంను బట్టి చెబితే correct method. ఉదా. కంకణము. వేంకటేశ్వరుడు. పంచమాక్షరం అంటే అనునాశికం వాడుతున్నాము.

**సైషా గణేశవిద్యా:** దీనికి సంబంధిచిన ఙ శబ్దం అనునాసికతో పలకాలి. దానికి ఓంకారము జోడించాలి. దీనిని గణేశ విద్య అంటారు. గణపతిని పట్టుకోవడానికి సులభతరమైన మార్గము.

**దీనిని ఎవరు కనుక్కున్నారు?**

మంత్రానికి ద్రష్ట ఉంటాడు. మూడు ఉంటాయి మంత్రానికి. మంత్రాన్ని దర్శించిన దార్శనికుడు ఉంటాడు. పలికేటటువంటి ఒక ఛందస్సుంటుంది. దానిని ఉద్దేశించిన దేవత ఉంటాడు. ఈ మూడింటిని స్మరిస్తూ ఆ మంత్రం చెప్పుకోవాలి. ఆ మంత్రం మనకిచ్చారు కాబట్టి కృతజ్ఞతలు చెప్పాలి.

**సైషా గణేశ విద్యా । గణక ఋషిః । నిచృద్ గాయత్రీచ్ఛందః**

ఇది గణేశ విద్య అంటారు. గణక అనే ఋషి దీనిని దర్శించాడు. ఇది గాయత్రీ అనే ఛందస్సుతో ఉన్నది. ఏ దేవతను ఉద్దేశించి చెప్పబడినదంటే గణపతి దేవత నుద్దేశించి చెప్పబడినది. దీనిని మహాగణపతి మంత్రం అంటారు. **ఓం గం** గణపతయే నమః.

**9. ఏకదంతాయ విద్మహే, వక్రతుండాయ ధీమహీ, తన్నోదంతి ప్రచోదయాత్**

గణపతి గాయత్రిలో ఏకదంతం కలిగిన వినాయకుడిని నేను స్మరిస్తున్నాను. వక్రంగా ఉన్న తుండం కలిగిన గణపతిని నేను ధ్యానిస్తున్నాను. మాకు ఏకదంతం కలిగిన ఆ వినాయకుడు మా బుద్ధిని ప్రచోదనమును చేయుగాక. ఇంతవరకు మనమంతా లౌకికంగా ఉన్నాము. మా దృష్టిని పారమార్థికం వైపు మళ్ళించేటట్లుగా మా **ధీ** శక్తిని ప్రచోదనం చేయుగాక. తత్–నః ఆ ఏకదంతుడు గణపతి మాకు బుద్ధిని ప్రచోదనం చేయుగాక అని ఈ గణపతి గాయత్రి యొక్క ఉద్దేశ్యము. సగుణ ఈశ్వరుడుగా గణపతిదేవుడు ఆకారంతో ఎలా ఉంటాడన్నది ముందు ప్రార్థనలో చూద్దాం.

**10. ఏకదంతం చతుర్హస్తం పాశమంకుశ ధారిణమ్ । రదం చ వరదం హస్తైర్బిభ్రాణం మూషకధ్వజమ్ । రక్తం లంబోదరం శూర్పకర్ణకం రక్తవాసనమ్ । రక్తగంధానులిప్తాంగం రక్తపుష్పైః సుపూజితమ్ । భక్తానుకంపినం దేవం జగత్కారణమచ్యుతమ్ । ఆవిర్భూతం చ సృష్ట్యాదౌ ప్రకృతేః పురుషాత్పరమ్ । ఏవం ధ్యాయతి యో నిత్యం స యోగీ యోగినాం వరః ॥**

గణపతిదేవుని సగుణ సాకార వర్ణన నడుస్తోంది. ఒక్క దంతంతోనే ఉన్నాడాయన. దేవతలందరికి నాలుగు చేతులుంటాయి. ఈయనకి నాలుగు హస్తాలున్నాయి. ఒక చేతిలో పాశం ఉంది, మరొక చేతిలో అంకుశం, ఒక చేతిలో విరిగిన దంతం ఉంది. నాలుగవ చేయి వరదహస్తం. అది కోర్కెలు తీర్చే హస్తం. హస్తాల యొక్క ఉద్దేశ్యమేమిటి అంటే మనకు నాలుగు రకాలయిన పురుషార్థాలున్నాయి. పురుషార్థాల గూర్చి మీరు ప్రయత్నం చేయాలి. ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే నాలిగింటి కోసం ఈ మానవుడు ప్రయత్నం చేయాలి అన్న సూచనగా నాలుగు హస్తాలున్నాయని చెబుతారు.

పాశము– ఈ పాశము అనేది మోహానికి సూచన. జీవుడు మోహంలో పడిపోయాడు కావున ఆ మోహం నుండి బయటపడాలి. కాలము అన్నది ఒక పాశము. కాలము ఎప్పుడైపోయిందో అప్పుడు పాశము పడుతుంది. పాశము అనేది కాలానికి సూచిక, మోహానికి సూచిక. జీవుడు బందీ అయిపోయాడని బంధానికి సూచిక. మనం ఎవరికి వాళ్ళం పాశాలు వేసుకుంటూ ఉంటాము. నేను తండ్రిని, నేను తల్లిని, నేను స్నేహితుడ్ని, పుత్రుడ్ని, గురువుని... ఇవన్నీ కూడ పాశాలే. పాశాలలో మనం బందీలమైపోయి అదే నిజమన్నట్లుగా వ్యవహారం చేస్తూ ఉంటాము. పాశమనేది మోహానికి చిహ్నము.

అంకుశము – ఏనుగు సరైన మార్గంలో నడిపించడానికి మావటి అంకుశంతో అదిలిస్తూ ఉంటాడు. అంకుశంతో ఏనుగును పొడిచి సరైన మార్గనిర్దేశం చేస్తూ ఉంటాడు మావటి. జీవి తప్పుడు త్రోవలోకి వెళ్ళకుండా దిశా నిర్దేశ్యం చేయడం కోసం అంకుశాన్ని చిహ్నంగా పెట్టుకున్నాడు.

దంతము – దంతమనేది ఆయుధంగాను, జ్ఞానానికి చిహ్నంగాను తీసుకోవచ్చు. దంతంతోనే గణపతి మహాభారతాన్ని వ్రాశాడంటారు. దుష్టశిక్షణ కొరకై ఆయుధంగా వాడాడంటారు.

వరదహస్తం– వరదహస్తం అంటే భక్తుడు కోరే కోర్కెలను తీర్చడానికి అభయం ఇస్తున్నాడని. ఆయన్ను శరణు వేడితే అభయం ఇస్తాడాయన.

**రక్తం లంబోదరం శూర్పకర్ణకం రక్తవాసనమ్.** జెండాపై ఎలుక బొమ్మతోటి ఆయన ఆ జెండాను

మోస్తున్నాడు. (బిభ్రాణం=మోస్తున్నాడు). ఇక్కడ రక్తం అంటే ఎఱ్ఱటి రంగు. ఎఱ్ఱ చందనాన్ని తన శరీరంపై అలముకున్నాడట. పెద్ద చెవులు కలిగిన, ఎఱ్ఱటి వస్త్రములు ధరించి, ఎఱ్ఱటి పుష్పాలతో పూజిస్తున్నారు. పూజింప బడినవాడు, భక్తుల కోరికలకు వెంటనే స్పందించేవాడు, ఇచ్చేవాడు.

ఆయన్ని ఇంతకుముందు నిరాకార బ్రహ్మగా వర్ణించాము. అందువలన ఈ జగత్తంతటికి కారణం ఆయనే. ఆయన నుండే ఈ జగత్తంతా ఆవిర్భవించినది. అచ్యుతం అంటే ఆయనకి పతనమనేది లేదు. అంటే ఆయన అవతారంగా పైనుండి క్రిందికి దిగివచ్చినట్లుగా కనిపిస్తున్నా కూడ ఆయన స్వరూపంలో ఎటువంటి పతనానికి లోను కాలేదు.

జీవుడు కూడా క్రిందికి దిగివచ్చాడు కాని అతడు తన స్వస్థితిని మరచిపోయాడు. మాయలో పడిపోయాడు. కాని భగవంతుడు మాయలో పడలేదు. గణపతి అవతారమెత్తాడు కాని మాయలో పడలేదు పైగా మాయ ఆయన అధీనములో ఉంది. కనుక ఆయన అచ్యుతుడు, ఆయనది అవతరణము అంటారు.

అదే జీవుడయితే క్రిందికి దిగాడు. జీవుడు స్వస్థితిని మరచిపోయాడు. మాయలో పడి పోయాడు. కాని ఆయన మాయలో పడలేదు. అవతారమెత్తినా మాయలో పడలేదు కాబట్టి ఆయన (అచ్యుతుడు) ప్రకృతి, సృష్టి... ఇవన్నీ లేకముందే ఆయన ఉన్నాడు. సృష్టికి పూర్వం సత్తు మాత్రమే ఉన్నది. అంటే నీవు మాత్రమే ఉన్నావు. అదే నీ నిజస్వరూపము. ఆ పరమ పురుషుడైనటువంటి వినాయకుడవు. ఈ విధముగా ఎవరైతే నిత్యము ఆ విఘ్నేశ్వరుడిని ధ్యానం చేస్తున్నారో అటువంటివారు ఉన్నతులు. యోగులందరిలోకి ఉన్నతుడు.

**11. నమో వ్రాతపతయే । నమో గణపతయే । నమః ప్రమథపతయే । నమస్తే అస్తు లంబోదరాయైక దంతాయ విఘ్ననాశినే శివసుతాయ వరదమూర్తయే నమః**

ఓం గం గణపతయే నమః. ఓం ను కలపకుండా చూస్తే గం గణపతయే నమః అష్టాక్షరీ అవుతుంది. ఎనిమిది వాక్యాలను మాలామంత్రం అంటారు. మాల లాగా ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క వాక్యము నిర్మించబడినది ఈ మంత్రంలో. అందుకని దీనిని మాలామంత్రం అంటారు. శ్రుతంలో, వేదంలో ఉండేటటువంటి శ్లోకాన్ని మంత్రము అని చెబుతారు. మంత్రము, శ్లోకము తేడా ఏమిటంటే వేదప్రోక్తమైనది మంత్రం. వేదములో ఉండే ప్రతి శ్లోకము మంత్రంగా పరిగణింప బడుతుంది.

1. నమో **వ్రాత** పతయే – అంటే జీవుడు అని అర్థం. ఈ జీవులన్నిటికి అధిపతివి. అందర్ని ఉద్ధరించే వాడివి కాబట్టి వ్రాతపతివి. నీకు నా నమస్కారములు.
2. నమో గణపతయే – శివగణాలన్నిటికి నీవు అధిపతివి కాబట్టి నీకు నా నమస్కారములు.
3. నమో ప్రమథ పతయే – సేవ చేసే ప్రమథగణాలకి నీవు అధిపతివి.
4. నమస్తే అస్తు లంబోధరాయ – పెద్ద బొజ్జ కలిగిన వినాయకా నీకు నా నమస్కారములు.
5. ఏకదంతాయ – ఏకదంతం కలిగిన వినాయకుడికి నా నమస్కారములు.
6. విఘ్ననాశినే – విఘ్నాలను నాశనము చేసే నీకు నా నమస్కారములు.
7. శివ సుతాయ – శివుని కుమారుడువైన నీకు నా నమస్కారములు.
8. వరదమూర్తయే నమః – వరదమూర్తివైన నీకు నా కోరికలను తీర్చేవాడవు గనుక నా నమస్కారములు.

ఇంతటితో మాలామంత్రం పూర్తయినది. ఎనిమిది అక్షరాలతో కూడిన మాలామంత్రం ఫలశృతి.

**ఏతదథర్వశీర్షం యో అధీతే స బ్రహ్మభూయాయ కల్పతే**

ఎవరైతే దీని అర్థభాగాన్ని స్వీకరించి దీని అర్థాన్ని ఆస్వాదిస్తూ దీన్ని meditative గా చదువుతున్నారో వారు ఆ బ్రహ్మలో ఐక్యమవుతారు. బ్రహ్మం అవుతాడు. అంటే అంతఃకరణశుద్ధి, జ్ఞానయోగ్యత ఏర్పడి దాని ద్వారా గురువు, శాస్త్రము అతడికి లభ్యమయి ఆ జ్ఞాననిష్టలో ఉండడం వలన అతడు **జ్ఞానభూయాయ కల్పతే.** ఇదంతా పరంపరగా జరుగుతుంది. సాక్షాత్‌గా కాదు ఆరాత్‌గా జరుగుతుంది. క్రమక్రమంగా జరుగుతుంది.

**స సర్వవిఘ్నైర్న బాధ్యతే**

సంస్కృతంలో బాధ అంటే తిరస్కరించడం. అతడు అన్ని విఘ్నాల నుండి తిరస్కరింపబడతాడు. అంటే అన్ని విఘ్నాలను దాటుకుంటూ పోతాడు. అనుకున్న కార్యాలన్నిటిని నిర్విఘ్నంగా పూర్తిచేస్తాడు. ఎటువంటి ఆటంకాలు కలుగవు.

**స సర్వత్ర సుఖమేధతే**

అన్ని విధాలా సుఖాన్ని పొందుతాడు.

**స పంచమహాపాపాత్ ప్రముచ్యతే**

పంచమహా పాపాలను అధిగమిస్తాడు. ఏదయితే పాతకానికి దారి తీస్తుందో దానిని పంచమహా పాతక మంటారు. (1) బ్రహ్మహత్యాపాపం (2) మాంసభక్షణం (3) పరస్త్రీవ్యామోహం (4) దొంగతనం (5) దుస్సాంగత్యం. ఈ అయిదు పంచమహాపాతకాలు. గణపతీ శీర్షం పఠించటం వలన పాపప్రక్షాళన జరుగుతుంది. సన్మార్గంలో పయనించాలి.

**సాయమధీయానో దివసకృతం పాపం నాశయతి**

ఇది సాయంత్ర సమయంలో పఠించినట్లయితే పగటిపూట చేసిన పాపం మొత్తం పోతుంది.

**ప్రాతరధీయానో రాత్రికృతం పాపం నాశయతి**

ఉదయం లేవగానే చదివితే రాత్రి మీరు చేసిన పాపం తొలగిపోతుంది.

**సాయం ప్రాతః ప్రయుంజానో పాపోపాపో భవతి**

రాత్రి, పగలు విడవకుండా చదివినట్లయితే ఆ పాపి పుణ్యాత్ముడు కాగలడు. అతడిలో ఒక విధమైన పరివర్తన వస్తుంది. ఆ పరివర్తన వలన సన్మార్గుడవుతాడు.

**సర్వత్రాధీయానోపవిఘ్నో భవతి**

సర్వవేళల చేసినట్లయితే అతడు తన కార్యకలాపాలను నిర్విఘ్నంగా చేయగలడు.

**ధర్మార్థ కామ మోక్షం చ విందతి**

మనిషిగా పుట్టినందుకు చతుర్విధ పురుషార్థాలను నిర్దేశించింది. ధర్మము–అర్థము–కామము–మోక్షము అతడికిచ్చినట్లు అమూల్యమైన జన్మని సద్వినియోగం చేసుకోగలుగుతాడు. అథర్వ శీర్షమంత్రం అని రాసి ఏదయితే ఉన్నదో దానిని అనర్హులకు చెప్పకండి. దీనిని గుప్తంగా ఉంచండి. దానిని దుర్వినియోగం చేయరాదు.

మహిమాన్వితమైనదీ మంత్రం. అర్హులయిన వారికి మాత్రమే తెలియజేయండి.

**యో యది మోహాద్ దాస్యతి స పాపీయాన్ భవతి**

ఒకవేళ అతడు మోహంతోటి అందరికి చెప్పినట్లయితే అతడు పాపి అవుతాడు.

**సహస్రావర్తనాద్యం యం కామమధీతే తం తమనేన సాధయేత్**

వేయిసార్లు దీనిని చదివినట్లయితే ఏయే కోరికలు కోరినా కూడ (ధర్మబద్ధమైన) మీకు తప్పక నెరవేరుతుంది.

**అనేన గణపతిమభిషించతి స వాగ్మీ భవతి**

ఎవరైతే ఈ విధంగా గణపతిని ప్రార్థిస్తూ ఉంటారో అతడు చక్కటి వాక్శుద్ధి కలిగివుంటాడు.

**చతుర్థ్యామనశ్నన్ జపతి స విద్యావాన్ భవతి**

నెలలో చతుర్థి రెండుసార్లు వస్తూ ఉంటుంది. ఆ చతుర్థి సమయాలలో ఈ గణపతి అథర్వణ శీర్షమ్ పఠించినట్లయితే అతడు మంచి విద్యావంతుడవుతాడు.

**ఇత్యథర్వణవాక్యమ్**

ఇది అథర్వణ ఋషి దర్శించి చెప్పినటువంటి వాక్యము. కాబట్టి ఇది సత్యము.

**బ్రహ్మాద్యావరణమ్ విద్యాన్న బిభేతి కదాచనేతి**

బ్రహ్మవిద్య వలన అతడు బ్రహ్మతో ఏకమవుతాడు. అంటే ఆత్మ నిష్టలో ఉంటాడు. క్రమేణ అతడు ఆత్మనిష్టలోనికి వెళతాడు. అంటే మొదట అంతఃకరణ ఆత్మశుద్ధి కలుగుతుంది. ఎటువంటి కోరిక లేకుండ నిష్కామంగా ప్రతిరోజు చేసినట్లయితే ముందుగా చిత్తశుద్ధి జరుగుతుంది. మనలో ఆరు రకాలయిన దోషాలున్నాయి. కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము. ఈ ఆరు మలినాలున్నాయి. అవన్నీ తొలగిపోయి చిత్తశుద్ధి కలుగుతుంది. చిత్త ఏకాగ్రత వస్తుంది. ఎప్పుడైతే చిత్తశుద్ధి, చిత్త ఏకాగ్రత కలిగాయో మీకు మంచి గురువు లభిస్తాడు. ఆ గురువు మీకు శాస్త్రాన్ని తెలియజేస్తాడు. మీ నిజస్వరూపం ఏదో దానిని తేటతెల్లం చేస్తాడు. అప్పుడా సాధకుడు ఆత్మనిష్టలో ఉండేటటువంటి అవకాశ ముంటుంది. ఆ విధంగా బ్రహ్మాద్యావరణం అంటే ఆత్మనిష్టలో ఉంటాడు. ఎవరు ఆత్మనిష్టలో ఉంటారో వారికి ఎటువంటి భయము, భీతి ఉండదు. వేదమెప్పుడు ఈ విషయమై అభయాన్నిస్తుంది.

**యో దూర్వాంకురైర్యజతి స వైశ్రవణోపమో భవతి**

రెండు రెమ్మలుండేటటువంటి గడ్డి ఆకుని దూర్వాంకురం అంటారు. వినాయక చవితిలో దూర్వాయుగ్మం అని పూజ చేస్తాము. ఆ విధంగా పూజ చేసేవారు కుబేరునితో సమానమైపోతారు.

**యో లాజైర్యజతి స యశోవాన్ భవతి**

లాజలు అంటే పేలాలు. వీటిని హెూమాలు, యజ్ఞాలలో ఉపయోగిస్తారు. ఆ పేలాలతో పూజ చేసినవారు చాలా కీర్తివంతులవుతారు.

**యో మోదకసహస్రేణ యజతి స వాంఛితఫలమవాప్నోతి**

అలా వేయి మోదకాలతో అర్చించిన వారికి యశస్సు, మేధస్సు కూడ ఉంటుంది. ధారణశక్తి బాగా

ఉంటుంది.

**యః సాజ్య సమిద్భిర్యజతి స సర్వం లభతే స సర్వం లభతే**

నెయ్యిలో సమిధలు ముంచి వాటితో మీరు పూజ చేసినట్లయితే ఎటువంటి లోటు లేకుండ జీవితము సజావుగా సాగిపోతుంది.

**అష్టౌ బ్రాహ్మణాన్ సమ్యగ్ గ్రాహయిత్వా సూర్యవర్చస్వీ భవతి**

ఎనిమిది మంది బ్రహ్మణులను కూర్చోబెట్టి ఈ అథర్వ శీర్షమును చెప్పినట్లయితే అతడు సూర్యుడి వలె వెలిగిపోతాడు. బ్రహ్మాండమైన వర్చస్సుని పొందుతాడు.

**సూర్యగ్రహే మహానద్యాం ప్రతిమాసన్నిధౌ వా జప్త్వాసిద్ధమంత్రో భవతి**

సూర్యగ్రహణం ఉన్నప్పుడు పవిత్రనదుల వద్ద ఒక ప్రతిమను పెట్టుకుని ఎవరు జపం చేస్తారో అతడికి మంత్రసిద్ధి కలుగుతుంది.

**మహావిఘ్నాత్ ప్రముచ్యతే**

ఎన్నో ఆటంకాలు వస్తూవున్నా దీనిని చదివితే విఘ్నాలు తొలగిపోతాయి.

**మహాదోషాత్ ప్రముచ్యతే**

మనకు కలిగే దోషాలు, జాతకరీత్యా ఉన్న దోషాలు, ఆగామి దోషాలు, ప్రారబ్ద దోషాలు అన్నీ నివారించ బడతాయి.

**మహాప్రత్యవాయాత్ ప్రముచ్యతే**

చేయవలసినది చేయకపోవడం, చేయకూడనిది చేయడం. **వేదవిహితము చేయకపోవడం –వేదనిషిద్ధము చేయడము**. అటువంటివి చేసినట్లయితే ప్రత్యవాయ దోషము వస్తుంది. అంటే పాపం కలుగుతుంది. ఆయా పాపాల నుండి రక్షింప బడతాడు.

**స సర్వవిద్భవతి స సర్వవిద్భవతి । య ఏవం వేద । ఇత్యుపనిషత్**

శాశ్వతమైన శుభాన్ని కలుగచేసే బ్రహ్మవిద్య అతనికి అలవడుతుంది..

ఈ విధంగా ఎవరైతే తెలుసుకున్నారో వారికి ఇదంతా లభిస్తుంది. ఇదంతా ఉపనిషత్ భాగము. ఇది వేద ప్రోక్తమైనది కాబట్టి దీనిని ప్రమాణమైనట్టి బుద్ధితో స్వీకరించవచ్చు. శ్రౌతకర్మ, స్మార్తకర్మలలో దీనిని పారాయణ చేస్తారు. శ్రౌతకర్మలో అగ్నిహోత్రం ఉంటుంది. స్మార్తకర్మలలో ఔపాసన ఉంటుంది.

ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

ఆదిదైవికము – ఆధ్యాత్మము – అదిభూతము, మూడు విఘ్నాలు లేకుండ మమ్ము కాపాడుగాక!

గణపతి అథర్వశీర్షము దయాసత్సంగములో చెప్పినప్పుడు చాలా శ్రద్ధగా విని ఈ పాఠానికి అక్షరరూపాన్నిచ్చారు శ్రీమతి దండు రమావతిగారు. వారు తయారు చేసిన ఈ నోట్సు నాకెంతగానో ఉపయోగపడింది. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

మాకు చాలా ప్రోత్సాహాన్ని ఇస్తున్న మీకందరికి కృతజ్ఞతలు. నమస్కారములతో – రాఘవరావు

According to Ganesha Purana, Vinayagar is described in 32 different forms or manifestations, however, Maha Ganapati is the most commonly worshipped form. In light of the Vinayagar Chaturthi celebrations, let us take a look at the 32 forms of Vinayagar.

**1. Bala Ganapati**

**As the name suggests, Bala Ganapati is the child form of Vinayagar that symbolises earth's abundance and fertility as he holds a banana, mango, sugarcane, and jackfruit in each of His four hands. His trunk curls around His favourite sweet 'Modakam'.**

**2. Taruna Ganapati**

**Taruna Ganapati is in His teens and symbolises youthfulness (His body glows in red). In this form, Vinayagar has 8 arms, each holding a modakam, noose, goad, wood apple, rose apple, tusk, some paddy, and sugar cane.**

**3. Bhakti Ganapati**

**As Bhakti Ganapati, Vinayagar holds a banana, a mango, coconut and a bowl of sweet payasam pudding in each of His four arms. The divine sight of this form shines like a full moon and usually worshipped by farmers during harvest season.**

**4. Vira Ganapati**

**Vira Ganapati is a 16-armed warrior holding weapons in His arms—signifying Vinayagar's triumph over evil and ignorance.**

**5. Shakti Ganapati**

**In this form, Vinayagar is a protector as one of His 'shaktis' is seated on His lap. On the other hand, Shakti Ganapati holds an 'Abhaya mudra', bestowing blessings to all His devotees.**

**6. Dvija Ganapati**

**This four-headed Dvija Ganapati is worshipped for wealth and knowledge. 'Dvija' means twice born. In this form, Vinayagar holds a 'Kamandalu', Rudraksha, a staff, and a leaf scripture.**

**7. Siddhi Ganapati**

**Glowing in golden yellow, Siddhi Ganapati is the master of intellect and success. Sitting in a relaxed position, this form of Vinayagar holds a bouquet of flowers, an axe, mango, sugar cane and, in His trunk, a modakam.**

**8. Ucchhishta Ganapati**

**Ucchhishta Ganapati is called the 'Lord of Blessed Offerings' and is the guardian of culture. 'Shakti' of creativity sits on His laps and His hands carry the veena, a blue lotus, pomegranate, meditation beads and a stalk of paddy.**

**9. Vighna Ganapati**

**Vighna Ganapati means remover of obstacles. Just like Lord Vishnu, this eight-armed form of Vinayagar has a Shankhu and Chakra in two of His hands. In others, He holds a noose, goad, tusk,** modakam, a bouquet of flowers, sugar cane, flower arrow, and an axe.

**10. Kshipra Ganapati**

**It's believed that Kshipra Ganapati is the giver of boons. In this form, Vinayagar is known to fulfill His devotees' wishes quickly. He carries a noose, goad and a sprig of the kalpavriksha (wish-fulfilling) tree. A pot of jewels is seen curled up in His trunk.**

**11. Heramba Ganapati**

Vinayagar is a five-faced protector who rides a lion in this form called Heramba Ganapati. He carries an axe, hammer, noose, beads, broken tusk, garland, fruit and modakam in eight of His ten hands.

**12. Lakshmi Ganapati**

His shaktis Buddhi and Siddhi seated on Vinayagar's laps in this form is actually wisdom and achievement. Two of His hands gesture the Varadha and Abhaya Mudras, while other hands bear a green Parrot, a Pomegranate, a sword, a noose, elephant goad, sprig of Kalpavriksha (Wish-fulfilling tree) and water vessel. Both His shaktis hold white lotus flowers.

**13. Maha Ganapati**

The most commonly-worshipped form of Vinayagar. It's believed that the worshippers of Maha Ganapati will gain intellect, prosperity and protection from evil. Seated together with one of His shaktis, Maha Ganapati holds His broken tusk, blue lily, lotus, a pomegranate, a stalk of sugarcane, sprig of paddy and weapons.

**14. Vijaya Ganapat**

Vijayam means victory. Sitting on top of Mooshika (His vehicle mouse), Vijaya Ganapati is the destroyer of dark forces. His four arms carry a broken tusk, noose, goad, and a ripe mango.

**15. Nritya Ganapati**

With a golden glow, Nritya Ganapati is the Dancer—joyfully vibrant! Dancing under the kalpavriksha (wish-fulfilling) tree, he wears rings on His fingers while the four arms bear the tusk, noose, goad, and modakam.

**16. Urdhva Ganapati**

Urdhava Ganapati is the 'elevated one' who's sitting in a tantric position with His shakti. Each of His six hands bears a lotus, paddy, sugarcane, an arrow, broken tusk, and blue lily.

**17. Ekakshara Ganapati**

Sitting on His divine vehicle Mooshika in the Padmashana pose, Ekakshara Ganapati is a four-armed and three-eyed form of Vinayagar. He holds a noose, goad and a pomegranate in His hands.

**18. Varada Ganapati**

Varada Ganapati fulfills His devotees' wishes. Just like His father Lord Shiva, Varada Ganapati has the third eye of wisdom and a crescent moon over His head. He also bears a noose, goad, dish of honey in His hands and a pot of jewels in His trunk.

**19. Tryakshara Ganapati**

Tryakshara Ganapati is the Lord of A-U-M. He carries the broken tusk, goad, noose and mango in His hands and a modakam in His trunk.

**20. Kshipra Prasada Ganapati**

This form of Vinayagar rests on a Kusha grass throne. He fulfills His devotees' wishes quickly but punishes any wrongdoings even quicker. While His big belly symbolises the universe, while His arms bear a broken tusk, the twig of Kalpavriksha, noose, an elephant goad, pomegranate, and a white lotus.

**21. Haridra Ganapati**

Seated on a royal throne, this calm-faced Haridra Ganapati clad in golden yellow vest and ornaments holds a broken tusk, modakam, noose and a goad in His hands.

**22. Ekadanta Ganapati**

**Compared to the other forms, Ekadanta Ganapati has a bigger belly and is known for His broken tusk. His hands hold broken tusk, Ladu, japa beads mala, and an axe to cut the bond of ignorance.**

**23. Srishti Ganapati**

**Srishti Ganapati is the happy form of Vinayagar. He holds a noose, a goad, a perfect mango, and His tusk, representing selfless sacrifice.**

**24. Uddanda Ganapati**

**Uddanda Ganapati enforces justice. Accompanied by one of His shaktis, this is an angry form of Vinayagar. In His ten hands, he carries a pot of jewels, a blue lily, sugar cane, mace, lotus flower, a sprig of paddy, pomegranate, noose, garland, and His broken tusk.**

**25. Rinamochana Ganapati**

Rinamochana Ganapati frees His devotees from guilt and bondage by giving 'moksha'. He wields a **noose, goad, rose apple and broken tusk in His four hands.**

**26. Dhundhi Ganapati**

**Dhundh means search. This is the form of Vinayar sought after by the devotees. He is the symbol of awakening. Dhundhi Ganapati holds a strand of rudraksha beads, His broken tusk, an axe, and a small pot of jewels.**

**27. Dvimukha Ganapati**

**In this form, Vinayagar has two faces enabling Him to see in all directions. Dvimukha Ganapati's four arms hold the goad, noose, a pot of gems and His broken tusk symbolising self-sacrifice.**

**28. Trimukha Ganapati**

**Just like His name, this form of Vinayagar is three-faced and bestows protection and blessings to His devotees. Resting on a golden lotus, this six-armed Trimukha Ganapati bears a noose, goad, beads and a pot of nectar.**

**29. Sinha Ganapati**

**Sinha Ganapati is fearless as he rides and holds lions to signify strength and boldness. He also carries a kalpavriksha (wish-fulfilling tree) sprig, the vina, a lotus blossom, flower bouquet and a pot of jewels.**

**30. Yoga Ganapati**

**As the name suggests, Vinayagar resembles a yogi in this form. Glowing like the morning sun, Yoga Ganapati is seen meditating while His hands hold a stalk of sugar cane, a staff, prayer beads, and a noose.**

**31. Durga Ganapati**

**As Durga Ganapati, Vinayagar symbolises triumph over darkness. In this form, He bears a bow, arrow, noose, goad, prayer beads, broken tusk and a rose apple in His hands.**

**32. Sankatahara Ganapati**

**Sankatahara Ganapati eliminates all sorts of sorrows and difficulties. As Vinayagar sits on a red lotus in this form, He carries noose, goad and a bowl of payasam in His hands. His right-hand shows Varadha mudra to bestow blessings to the devotees.**